S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 332 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 14 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు
# బిగ్‌షాక్

కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు

**సుప్రీంకోర్టు సంచలన తీర్పు**

గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్

తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



04

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన

- కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణ చర్యలు చేపడుతున్నట్లు సర్కారు వివరణ
- అన్ని వివరాలతో వస్తే ఫిర్యాదు అన్నీ ఉపసంహరిస్తామన్న ధర్మాసనం

2



భారీ వర్షాల నేపథ్యంలో

# ప్రభుత్వం అప్రమత్తం

- వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రజలకు తక్షణ సమాచారం
- రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- వరద నీటిని సద్వినియోగం చేయాలని సూచన
- గండ్లు పడకుండా గట్లను పటిష్టం చేయాలని ఆదేశాలు

అమరావతి: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు మిగతా 5 లో



## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

కృష్ణా నది, బుడమేరులకు వరద ఉధృతి

అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

5

## తెలంగాణకు రెడ్ అలర్ట్

వాతావరణ కేంద్రం డైరెక్టర్

2



## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్ర చర్యలు

మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం

మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు

.. వివరాలు 4లో



## దాడి చేస్తే.. బ్రహ్మోస్‌తో జవాబు

పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ ఓవైసీ

.. వివరాలు 2లో



## విచారణకు మంచు లక్ష్మి

బెట్టింగ్ యాప్స్‌పై ఈడీ అధికారుల విచారణ

.. వివరాలు 2లో



## కాళేశ్వరం జలాశయాలు నింపండి

వెంటనే మోటర్లు ఆన్ చేసి పంపింగ్ చేయాలి

మంత్రి ఉత్తమ్‌కు హరీష్‌రావు లేఖ

3 లో

## ప్రజలకు భయం పోయి.. జగన్‌కు పట్టుకుంది

పులివెందులలో ప్రజాస్వామ్యం నిలిచింది



దొంగ ఓట్ల జమానా జగన్ హయాంలోనే ప్రారంభం

అనంత జిల్లాలయే నిదర్శనం

మీడియా సమావేశంలో పయ్యావుల కేశవ్

**అమరావతి :** పులివెందుల ప్రజలకు భయం పోయింది.. జగన్‌కు భయం పట్టుకుందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మిగతా 5 లో

## కుక్కల తరలింపు తీర్పు పరిశీలిస్తా

అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి

4





## అప్రమత్తంగా ఉండండి.. అలసత్వం వలదు

ప్రాజెక్టుల వద్ద 24 గంటలు పహారా పెట్టండి

మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 13:** భారీ వర్షాల నేపథ్యంలో నీటి పారుదల శాఖాధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మిగతా 2 లో

## తాళ్ల సాయంతో..

గర్భిణిని వాగు దాటించిన పోలీసులు

**మంచిర్యాల, ఆగస్ట్ 13:** జిల్లాలో భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తాండూరు మండలంలోని నర్సాపూర్ వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మారు మూల గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దొడ్డిగూడెంలో తొమ్మిది నెలల గర్భిణి యమునకు పురిటి నొప్పులు వచ్చాయి.

3





## సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం

తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

రాహుల్ గాంధీ

.. వివరాలు 2లో



## తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీంకోర్టు అభినందన

**అన్ని వివరాలతో వస్తే ఫిర్యాదు అన్నీ ఉపసంహరిస్తామన్న ధర్మాసనం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్13:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## మీరు దాడి చేస్తే.. బ్రహ్మోస్‌తో జవాబుచెబుతాం

**పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ ఓవైసీ**



**హైదరాబాద్, ఆగస్ట్ 13 :** తాము సింధూ జలాల కోసం ఎంత వరకైనా పోరాడతామన్న పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మైదరాబాద్ ఎంపి ఓవైసీ ఘాటుగా స్పందించారు. ఈ హెచ్చరికలపై తాజాగా హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అర్థంలేని మాటలు మాట్లాడొదంటూ ఫైర్ అయ్యారు. మీరు కయ్యానికి కాలు దువ్వితే మేము ఏం ఖాళీగా కూర్చోము అని సమాధానం ఇచ్చారు. మా వద్ద బ్రహ్మోస్ ఉన్నాయి. పాక్ ప్రధాని ఇలాంటి చెత్తమాటలు మాట్లాడటం మానుకోవాలంటూ హెచ్చరించారు. ఇలాంటి బెదిరింపులు భారత్ విషయంలో ఎంతమాత్రం పనిచేయవని స్పష్టం చేశారు. ఇక చాలు అయ్యిందేదో అయిపోయిందని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గతంలో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ 'అణు' హెచ్చరికలు చేయడాన్ని కూడా ఒవైసీ తిప్పికొట్టారు. భారత్ విషయంలో ఆయన మాట్లాడిన మాటలు, వాడిన పదజాలం గర్హనీయమని అన్నారు. అమెరికా వేదిక నుంచి ఆయన ఈ మాటలు మాట్లాడటం దురదృష్టకరమన్నారు.

## ఈడీ విచారణకు మంచు లక్ష్మి



**హైదరాబాద్, ఆగస్ట్ 13:** బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో సినీ నటి మంచు లక్ష్మి బుధవారం ఈడీ విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రాంతీయ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు విచారణకు వచ్చిన మంచు లక్ష్మిని అధికారులు సుమారు మూడున్నర గంటల పాటు విచారించారు. విచారణ అనంతరం మంచు లక్ష్మి మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు సంబంధించి తీసుకున్న పారితోషకం గురించి ఈడీ అధికారుల ఆరా తీసినట్లు తెలిసింది. ఇడి అధికారులకు మంచు లక్ష్మి తన బ్యాంకు ఖాతాల వివరాలను అందచేసినట్లు- సమాచారం. కాగా, మంచు లక్ష్మి వైఓఎల్ఓ 247 అనే బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేశారు. కాగా, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేశారని సినీ నటులు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లపై రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 29 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్ట్(ఇసిఐఆర్) రిజిస్టర్ చేసింది. ఈ క్రమంలో వరుసగా సినీ నటులను విచారిస్తోంది. ఈ కేసులో ఇడి మరికొంత మందికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## కొలిక్కిరాన సినీ కార్మికుల సమస్య

**ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు**



**హైదరాబాద్, ఆగస్ట్ 13 :** సినీకార్మికుల వేతనాల పెంపు అంశం ఇంకా కొలిక్కి రాలేదని నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. నిర్మాతలు, ఫెడరేషన్ నాయకుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, మరో రెండు, మూడు సార్లు చర్చలు జరగాల్సి ఉందన్నారు. పని విధానాలకు అంగీకరిస్తే వేతనాలు పెంచేందుకు నిర్మాతలు సుముఖంగా ఉన్నట్లు- చెప్పారు. వేతనాలు పెంచాలని గత కొద్దిరోజులుగా ఫెడరేషన్ వాళ్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, నిర్మాతల నుంచి కొన్ని షరతులు ఉన్నాయి. ముఖ్యంగా 2018, 2022లలో జరిగిన అగ్రిమెంట్స్‌లో ఉన్న రెండు షరతులను వాళ్లు అమలు చేయడం లేదు. ముందు వాటిని ఒప్పుకోవాలి. వీటితో పాటు మరో రెండు షరతులు కూడా ఉన్నాయి. ఇదే విషయాన్ని ఛాంబర్ ద్వారా వాళ్ల దృష్టికి తీసుకొచ్చాం. వాటిపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటే, వేతనాలు పెంచడానికి నిర్మాతలు సిద్ధంగా ఉన్నాం. రూ.2వేలు కన్నా తక్కువ వేతనం తీసుకునే వారికి ఒక పర్సంటేజీ ఆఫర్ చేస్తున్నాం. దాని కన్నా ఎక్కువ వేతనం తీసుకునే వాళ్లకు మరొక పర్సంటేజీ ఇవ్వాలని ప్రతిపాదించాం. ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్‌లతో మాట్లాడుకుని వస్తే, దీనిని పరిష్కరిస్తాం. దాదాపు నాలుగు గంటల పాటు- జరిగిన సమావేశంలో అన్ని అంశాలను చర్చించాం. ప్రస్తుతం సానుకూల ధోరణిలో చర్చలు జరుగుతున్నాయని దిల్‌రాజు తెలిపారు.

## బీ అలర్ట్



మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు అన్ని విభాగాలకు సెలవులు రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించారు. 'అప్రమత్తంగా ఉండండి.. అలసత్వం వలదు.. ప్రాజెక్టుల వద్ద 24 గంటలు పహారా పెట్టండి..72 గంటలు ఆయా కేంద్రాలలో ఉండాలి. రెవెన్యూ, పోలీస్ అధికారులను సమన్వయం చేసుకోవాలి.. అత్యవసర పరిస్థితిల్లో జీఓ నెంబర్ 45 ప్రకారం నిధులను వినియోగించాలి.. పాలనాపరమైన అనుమతులలో జాప్యం వలదు.. కాల్వ కట్టలు తెగే సూచనలు గుర్తిస్తే తక్షణమే సమాచారం అందించాలి. విపత్తు సమయంలో ప్రతి నిమిషం విలువైనది. నిర్లక్ష్యాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదు' అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులు, ఆనకట్టలు, కాల్వలతోపాటు చెరువులపై నిఘా పెంచాలని సూచించారు. విపత్తు సూచనలు కనిపిస్తే అధికార యంత్రాంగాన్ని అలర్ట్ చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఎప్పటిక ప్పుడు సమీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సహా అన్ని విభాగాల అధికారులతో నీటి పారుదల శాఖాధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర నీటి పారుదల శాఖ చీఫ్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, జాయింట్ సెక్రటరీ కే.శ్రీనివాస్, ఈఎన్సీ అంజద్ హుస్సేన్లతోపాటు ఆయా జిల్లాల సీఈలకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణకు రెడ్ అలర్ట్

**నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు**

**ఐదు రోజుల పాటు ఈదురు గాలులు**

**వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న**



**హైదరాబాద్, ఆగస్ట్ 13:** తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో 4 రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

## అవసరమైతే తప్ప.. బయటకు రావద్దు

**నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ హెచ్చరిక**



**హైదరాబాద్, ఆగస్ట్ 13:** భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అవసరమైతే తప్ప.. బయటకు రావద్దని హైదరాబాద్ నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. బుధవారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురవనున్నాయంటూ వాతావరణ శాఖ తెలిపిందని.. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. బుధవారం హైదరాబాద్‌లో రంగనాథ్ మాట్లాడుతూ.. ఎంతటి విపత్తు ఎదురైనా.. వాటిని ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని ఆయన వివరించారు. అలాగే లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు వస్తే.. ప్రజలను రక్షించేందుకు బోట్స్‌తో సహా అన్నింటిని సిద్ధం చేశామని చెప్పారు. అయితే రాత్రి సమయంలో వర్షపాతం అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉండడంతో.. రాత్రి నుంచి హైడ్రా బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నాలాల కబ్జాల కారణంగానే రహదారులపైకి భారీగా వరద నీరు వస్తుందని ఆయన తెలిపారు. ఇక ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో దాదాపు 400కి పైగా వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉన్నాయన్నారు. అలాగే మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ఇప్పటికే సిబ్బంది ఉన్నారన్నారు. ఒక వేళ భారీ వర్షాలు కురిస్తే.. సహాయక చర్యల్లో పాల్గొనాలని యువతకి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

## అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

**మంత్రి దామోదర ఆదేశం**

**హైదరాబాద్, ఆగస్ట్ 13:** రాష్ట్రానికి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమే-టె-డ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీ-లను 24 గంటలు అందుబాటు-లో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీషియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవా లన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## వరుడిని భుజాలపై వాగు దాటించిన బంధువులు

**కరీంనగర్, ఆగస్ట్ 13:** వరద ఉధృతి కారణంగా పెళ్లికొడుకును భుజాలపై మోసుకెళ్లి వాగు దాటించారు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా గన్నేరువరంలో జరిగింది. పెళ్లికి వెళ్లాల్సిన వరుడు ఇవతలే చిక్కు పడడంతో ఈ రకంగా వాగు దాటించారు. ఊర చెరువు మత్తడి ప్రవాహం ఎక్కువై రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో బంధువులు వరుడిని మోసుకెళ్లి అవతలి ఒడ్డుకు చేర్చారు. లో లెవల్ కల్వర్టు సమస్యతో ఏటా వర్షాకాలంలో ప్రజలు ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## ఖజానా దొంగల పట్టివేత

**మొత్తం ఆరుగురిని పట్టుకున్నట్లు సమాచారం**

**హైదరాబాద్,ఆగస్ట్13 :** చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో దొంగతన చేసిన దోపిడీ దొంగలను పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. పటాన్ చెరువు సర్వీసు రోడ్ వెళ్తున్న ముగ్గురు దొంగలను పట్టుకున్నారు. సంగారెడ్డి సమీపంలో మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖజానా జ్యువెలరీ షాపులో అభరణాలను ఆరుగురు దొంగలు ఎత్తుకొని రెండు బైక్ లపై పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. ముఖానికి మాస్కు, తలపై క్యాపు, చేతులకు గ్లౌజులు వేసుకొని వెళ్తుండగా పోలీసులు పట్టు-కున్నారు. దొంగతనం చేసిన బైక్ లనే దోపిడీకి వాడినట్లు-గా పోలీసులు గుర్తించారు. మంగళవారు పది గంటల సమయంలో చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో దొంగలు తుపాకులతో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తుపాకులతో సిబ్బందిని బెదిరించి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే.




## సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం

**తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ,ఆగస్ట్13(ఆర్ఎన్ఎ):** వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు-వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

# పౌరసత్వం రాకుండానే సోనియాకు ఓటు

- ఓటర్ జాబితాలో పేరుపై కాంగ్రెస్ సమాధానమివ్వాలి
- బీజేపీ నేత అమిత్ మాలవీయ





**న్యూఢిల్లీ,ఆగస్ట్13 :** భారత పౌరసత్వం లభించకముందే సోనియాకు ఓటర్ల జాబితాలో పేరు ఎలా వచ్చిందని బీజేపీ ప్రశ్నించింది. దీనికి కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. వాటిని కాషాయ పార్టీ తిప్పి కొట్టింది. ఎన్నికల్లో అవకతవకల గురించి భారీ ప్రసంగాలు, నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో మోసాలకు పాల్పడిందని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు. కాంగ్రెస్ నేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ విధంగా పౌరసత్వం లేని వారికి ఓటు- హక్కు ఎలా కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. భారత ఓటర్ల జాబితాతో సోనియా గాంధీ పేరు చేర్చి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని మాలవీయ అన్నారు. 'భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉంది.. అప్పటికి ఆమె ఇటాలియన్. ఆ సమయంలో ఓటర్ల జాబితాలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీలతో పాటు సోనియా గాంధీ పేరు కూడా చేర్చారు. ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరయ్యింది. ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించింది. పౌరసత్వం లేని సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని అమిత్ మాలవీయ ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు.. మంగళవారం 'మింతా దేవి' అనే మహిళా ఓటరు ఫొటోతో ఉన్న టీ- షర్టులు ధరించి పార్లమెంట్ వెలుపల నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ చేసిన పని వల్ల మీడియా వాళ్లు తమ ఇంటికి వచ్చి ప్రశ్నల మీద ప్రశ్నలు సంధిస్తున్నారని మింతా దేవి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా తమ ఫొటోలను ఎలా ముద్రిస్తారని మండిపడ్డారు. దీనిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. సాధారణ గృహిణికి సంబంధించిన వివరాలు, ఫొటోలను అనుమతి లేకుండా కాంగ్రెస్ నేతలు బయటకు ఎలా విడుదల చేశారని నిలదీశారు.

# గురుకులాలపై ఇంత దిగజారుడు విమర్శలా

**600 కోట్ల గుడ్ల అవినీతిపై ఆధారాలు చూపగలరా**

**టెండర్ ప్రక్రియపూర్తి కాకుండానే మాట్లాడితే ఎలా**

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై మండిపడ్డ అడ్లూరి**



**జగిత్యాల, ఆగస్ట్ 13:** గురుకులాలకు కోడిగుడ్ల సరఫరా చేసేందుకు జరిగిన టెండర్లలో రూ.600 కోట్ల అవినీతి జరిగిందంటూ బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపడ్డారు. జగిత్యాల మెడికల్ కళాశాల అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ..కోడిగుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్ ప్రక్రియ జరుగుతోందని, టెండర్ పక్రియలో ఉండగా రూ.600 కోట్ల అవినీతి ఎలా జరిగిందో స్పష్టం చేయాలని నిలదీశారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక మాట్లాడితే సహించేది లేదన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజైనా కెసిఆర్, మంత్రులు గురుకులాలకు వెళ్లి విద్యార్థుల కష్ట సుఖాలను తెలుసుకునే ప్రయత్నం చేశారా, వారితో కలిసి ఏనాడైనా భోజనం చేశారా అని నిలదీశారు. గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఎందుకు అవుతుందనే విషయంపై లోతుగా విచారణ చేపట్టి అల్యూమినియం పాత్రల వల్లే జరుగుతుందని గుర్తించామని అన్నారు. వాటి స్థానంలో రూ.7 కోట్లు- వెచ్చించి స్టీల్ వంట పాత్రలను అందించామని అన్నారు. గురుకులాలకు గత ప్రభుత్వం బకాయి పడ్డ రూ.400 కోట్లు- తమ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. బకాయి లేనివి లేకుండా చేసేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గురుకులాల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. జిఓ 17 గురించి పూర్తి అవగాహన లేని ప్రవీణ్‌కుమార్ అవినీతి జరిగిందంటూ మాట్లాడటం చూస్తే ఆశ్చర్యం వేస్తోందని అన్నారు. ఆయనతో మాట్లాడించిన వారు కూడా వాస్తవాలు తెలుసుకోవాలని చురకలంటించారు. ఎస్సి, ఎస్టి, బిసి,మైనారిటీ- విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించాలనే గొప్ప సంకల్పంతో తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిందని అన్నారు. రూ.200 కోట్లతో 25 ఎకరాల స్థలంలో అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించేందుకు -టె-ండర్ పక్రియ చేపడుతున్నట్లు- తెలిపారు. తమది సంక్షేమ ప్రభుత్వమని, సంక్షేమ శాఖ మంత్రిగా గురుకులాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు- పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎంఎల్ఎ డాక్టర్ సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గాజెంగి నందయ్య, ఒరుగల శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# సుప్రీం తీర్పుతో కళ్లు తెరవాలి

**రాజ్యాంగ రక్షణకే తమ పోరాటం అన్న దాసోజు**



**హైదరాబాద్, ఆగస్ట్ 13:** తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీ నియామకాలను సుప్రీంకోర్టు నిలిపివేస్తూ తీర్పు వెలువరిండాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్వాగతించారు. రాజ్యాంగాన్ని అతిక్రమించి పనిచేసే వారికి ఇదో హెచ్చరిక అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ అంశంపై తాను రెండేళ్ల పాటు- పోరాటం చేశానన్నారు. ఇది వ్యక్తులపై పోరాటం కాదని.. రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం చేసిన పోరాటమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి తగినట్లు- వారు రాజ్యాంగాన్ని అనువదించుకొని అమలు చేయడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసు విషయంలో సెప్టెంబర్ 17వ తేదీన మరోసారి విచారణ జరగనుందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక గతంలో తన అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ధర్మం గెలిచినట్లుగా తాను భావిస్తున్నానని తెలిపారు. గతంలో హైకోర్టు తమ నియామక నిర్ణయాన్ని సైతం తప్పుబడుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పాత ఆర్డర్‌ను తీసుకు వచ్చి.. ఈ ఇద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారని వివరించారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ పూర్తిగా వచ్చిన తర్వాత మిగతా వివరాలు తెలుస్తాయన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన సుప్రీంకోర్టు ఏం చెప్తుందో చూడాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ గవర్నర్ కూడా ఇలాంటి తప్పిదాలు చేయకుండా సుప్రీంకోర్టు ఆర్డర్ ఇవ్వబోతుందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. 2024 ఆగస్టు 14న సుప్రీంకోర్టు తీర్పులో మార్పులు చేసిందని గుర్తు చేశారు.

# ప్రతికూల వాతావరణ పరిస్థితులు

**శంషాబాద్‌కు రావాల్సిన ఐదు విమానాల దారిమళ్లింపు**

**హైదరాబాద్, ఆగస్ట్ 13:** శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రావలసిన ఐదు విమానాలను అధికారులు దారిమళ్లించారు. పలు ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రావాల్సిన మూడు విమానాలను విజయవాడకు మళ్ళించిన అధికారులు.. మరో రెండు విమానాలను తిరుపతి, బెంగళూరుకు మళ్ళించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వాతావరణం అనుకూలించకపోవడంతో దారి మళ్లించినట్లు- తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత మూడు రోజులుగా తెలంగాణతో పాటు- ఏపీలో పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ప్రధాన రహదారులు చెరువుల్లా తలపిస్తున్నాయి.తెలంగాణ, ఏపీల్లో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. చెరువులు, కుంటలు ఉప్పొంగి పొర్లుతున్నాయి. రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి , ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్ , యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రెడ్ అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.

# 6 రోజుల్లో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు

- రాఖీ సందర్భంగా మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు
- ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి





**హైదరాబాద్, ఆగస్ట్ 13:** రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానా లకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు కింది జలాశయాలు నింపండి

**వెంటనే మోటర్లు ఆన్ చేసి పంపింగ్ చేయాలి**

**మంత్రి ఉత్తమ్‌కు హరీష్‌రావు లేఖ**

**సిద్దిపేట, ఆగస్ట్ 13 :** నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత మూమ్మాటికీ ఈ బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

**ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా**

**డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ సవాల్**



**హైదరాబాద్, ఆగస్ట్ 13:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ విసిరారు.

# తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

**అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి**

**కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం**



**హైదరాబాద్, ఆగస్ట్ 13:** తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

# తాళ్ల సాయంతో..

**గర్భిణిని వాగు దాటించిన పోలీసులు**

**మంచిర్యాల, ఆగస్ట్ 13:** జిల్లాలో భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తాండూరు మండలంలోని నర్సాపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మారుమూల గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతు న్నారు. దొడ్డిగూడెంలో తొమ్మిది నెలల గర్భిణి యమునకు పురిటి నొప్పులు వచ్చాయి. ఆమెను వాగు దాటించేందుకు కుటుంబసభ్యులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై కిరణ్ కుమార్.. పోలీసు సిబ్బంది, ఈతగాళ్లను ఘటనాస్థలికి పంపారు. వారు తాళ్ల సాయంతో గర్భిణిని వాగు దాటించి అంబులెన్సులో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె మగబిడ్డకు జన్మనిచ్చినట్టు- వైద్యులు తెలిపారు.

## సంపాదకీయం



# పార్లమెంట్ సమావేశాలు ఎందుకు?

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు.. పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృథా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా.. ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్‌ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్‌ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్‌ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయిం చుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపో వడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షా లు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షా లు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్దతి మారాలి.

# కుక్కల తరలింపు తీర్పు పరిశీలిస్తా

■ సుప్రీం చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** కుక్కల తరలింపు అంశపై సుప్రీం చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించారు. దీనిని సమీక్షిస్తానని వెల్లడించారు. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు 15వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనదన్నారు. ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు. దీంతో చీఫ్ జస్టిస్ గవాయ్ పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. తీర్పును సమీక్షిస్తానని ప్రకటించారు.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు
- కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు
- గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమిర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండరామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమిర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

**ఎక్కువ ధ్రువీకరణ పత్రాలకు అనుమతి మంచిదే**

**విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య**

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.


# సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు


**మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం**

**మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు**

**ఇస్లామాబాద్, ఆగస్టు 13:** పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టుబడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

# నగరంలోని గణేశ మండపాలన్నీ జియో ట్యాగ్





**హైదారాబాద్, ఆగస్టు 13:** గణేశ్ నవరాత్రుల సందర్భంగా సెక్టార్ ఎస్‌ఐలు తమ పరిధిలో ఏర్పాటు చేసిన మండపాల పూర్తి వివరాలు సేకరించి జియో ట్యాగింగ్ చేయాలని నగర సీపీ సీవీ ఆనంద్సూచించారు. మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఇన్‌స్పెక్టర్‌లు మండపాల నిర్వాహకులతో తరచూ సమావేశాలు నిర్వహించి వారికి కావాల్సిన ఏర్పాట్లు- చేయాలని సూచించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి



రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు 35 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తక్షణం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఎగువ నుంచి వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేలా రోజుకు నాలుగు టీఎంసీల చొప్పున తరలించి సోమశిల, కండలేరు ప్రాజెక్టులను నింపాలని సీఎం ఆదేశించారు. వరద నీటిని వృధాగా సముద్రంలోకి పోనీయకుండా సద్వినియోగం చేసుకునేలా సమర్థ నీటి నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మైలవరం సహా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం బుడమేరు, వెలగలేరులకు పెద్ద ఎత్తున వస్తోందని.. ఈ నీరు కృష్ణా నదిలోకి డిశ్చార్జి చేస్తున్నట్టు తెలిపారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు వివరించారు. వరద నిర్వహణా పనుల్లో భాగంగా రూ.40 కోట్లతో బుడమేరు- వెలగలేరు యూటీ నిర్మాణాన్ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి అనుమతి మంజూరు చేశారు. మరోవైపు భారీవర్షం కారణంగా కొండవీటి వాగు, పాల వాగులకు వస్తున్న నీటిని కృష్ణా నదిలోకి నాలుగు పంపుల ద్వారా నీటిని ఎత్తి పోస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వర్షకాల సీజన్ లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలువల్లో నీటి ప్రవాహాలు సక్రమంగా వెళ్లేందుకు వీలుగా గుర్రపు డెక్క, తూడును తొలగించాలని ముఖ్యమంత్రి జలవనరులశాఖ అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే కాలువలు, చెరువులకు గండ్లు పడకుండా గట్లను పటిష్టం చేయాలని సీఎం సూచించారు. జిల్లాల్లో వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు కూడా అప్రమత్తంగా ఉండి రైతులకు తక్షణ సమాచారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో భూగర్భ జలాలను రీఛార్జి చేసేలా నిర్మాణాలను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పంచాయతీరాజ్, అటవీశాఖ అధికారులు ఆయా ట్రెంచ్ లను ఎక్కడెక్కడ చేపట్టాలో ప్రణాళిక చేసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ట్రెంచ్ లనుతవ్వేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

## అరాచకం నుంచి బయటపడుతున్న పులివెందుల

### ప్రజలు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి

### మీడియా చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు

**అమరావతి :** పులివెందుల ప్రజలు ఇప్పుడిప్పుడే అరాచకం నుంచి బయట పడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే స్థితి వచ్చిందన్నారు. 11 మంది పోటీ చేయడం, రెండు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్జరగడం ఇందుకు నిదర్శనమని అన్నారు. పార్టీ కేంద్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం సీఎం చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలపై అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానమిచ్చారు. వైయస్ హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనంతో జగన్ ఉన్నారు. ఆయన వైఖరి ఏలాంటిదో ప్రజలకు తెలిసిందే. నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితి నుంచి 11 మంది పోటీ- చేశారు. రెండు పోలింగ్ బూత్‌ల్లో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా? శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాల కారణంగా పలువురు మరణించడం బాధాకరమన్నారు. నష్ట నివారణకు ఎక్కడికక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## పులివెందుల, ఒంటిమిట్టలో వైకాపా అరాచకాలు

### జగన్, వైకాపా నేతలపై చర్యలు తీసుకోండి

### ఎన్నికల సంఘానికి టిడిపి నేతల ఫిర్యాదు

**విజయవాడ :** పులివెందుల, ఒంటిమిట్టలో అరాచకాలకు పాల్పడిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు ఇసికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలుగుదేశం నేతలు బుధవారం కలిశారు. ఏపీ ఎన్నికల కమిషనర్‌ను మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, విద్య మౌలిక వసతుల కమిటీ- ఛైర్మన్ రాజశేఖర్ కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో టీడీపీ నేతలు మాట్లాడారు. అరాచకానికి, రాజ్యాంగ వ్యతిరేక పరిపాలనకు జగన్ మోహన్ రెడ్డి మారుపేరని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపణలు చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ అధోగతిపాలు చేశారని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రాంతాల్లో జెడ్పీటీ-సీ ఉప ఎన్నికలు జరగడాన్ని ప్రజలు సంతోషిస్తున్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలనపై ఎలక్షన్ కమిషన్ సంతోషాన్నివ్యక్తం చేసిందని తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎలక్షన్ పూర్తి అయ్యాక వైసీపీ అభ్యర్థులు, నేతలు మాట్లాడిన మాటలపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఒక పోలీసు అధికారిని బాడీ షేమింగ్ చేస్తారా అని నిలదీశారు. వైసీపీ నేతల రిగ్గింగ్, దుర్మార్గం, బూత్ క్యాప్చరింగ్ లేకుండా పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలు జరిగాయని వర్ల రామయ్య పేర్కొన్నారు. తల్లికి వందనం ద్వారా లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం లబ్ధి చేకూరిస్తే దానిని రాక్షస పాలన అని జగన్ ఎలా అంటారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి నిర్మించడం, సంపద సృష్టించడం జరుగుతుంటే దానిని రాక్షస పాలన అంటారా అని ఫైర్ అయ్యారు. 71శాతం పూ-ర్తయిన పోలవరాన్ని జగన్ ధ్వంసం చేస్తే, ఆ పనులను కూటమి ప్రభుత్వం గాడిన పెట్టడాన్ని ఏమంటారని నిలదీశారు. క్రిమినల్స్‌కి సీట్లు- ఇచ్చిన జగన్‌కు చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. టీ-డీపీ నేతల ఫొటోలు మార్ఫింగ్ చేసి కామెంట్లు- చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. త్వరలో మార్ఫింగ్‌ల నిగ్గు తేలుస్తామని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో గత ఐదేళ్ల జగన్ పాలనలో రెండు వేలకు పైగా ఎంపీటీసీలను ఏకగ్రీవం చేసుకున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపణలు చేశారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో వందకుపైగా జెడ్పీటీ-సీలు ఏకగ్రీవం చేసుకున్నారని విమర్శించారు. అధికారులను నిందిస్తారా.. డీఐజీ కోయ ప్రవీణ్ ఎలక్షన్లు జరిపిస్తే ఆయన గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతారా అని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్టలలో ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పుకొచ్చారు. శాసన సభకు జగన్ వచ్చి ప్రశ్నిస్తే.. 164 మంది కూటమి ఎమ్మెల్యేలు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తమకు న్యాయ వ్యవస్థల మీద గౌరవం ఉండటంతోనే కోర్టులకు వెళ్తున్నామని ఉద్ఘాటించారు. పోలీసు అధికారులను అపహాస్యం చేసిన దానిపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌ని కోరామని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు-గా జగన్ మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విమర్శించారు. వైసీపీ గుర్తింపుని ఎన్నికల సంఘం శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు. ఎన్నికల్లో పోటీ- చేయకుండా జగన్, ఆయన పార్టీని బహిష్కరించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సూచించారు.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

### పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

### కృష్ణా నది, బుడమేరులకు వరద ఉధృతి

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

విజయవాడ,ఆగస్ట్13(ఆర్ఎన్ఎ): తెలుగు రాష్ట్రాల్లో గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు-ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. రాబోయే మూడు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విజయవాడలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఓ ఘటనలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు. మృతుడ్ని 53వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మధుసూదన్‌గా గుర్తించారు. రెండవ ఘటనలో కూలిన చెట్టును ఢీకొని ఓ వ్యక్తి చనిపోయాడు. భారీ వర్షాల కారణంగా చెట్టు కూలిపోయింది. అటు-వైపు వచ్చిన ఆ వ్యక్తిని చెట్టును ఢీకొన్నాడు. అక్కడికక్కడే చనిపోయాడు. ఈ సంఘటన లయోలా కాలేజీ దగ్గర జరిగింది. విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణానది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. ఫ్లడ్ అలర్ట్ జారీ చేసి, లోతట్టు- ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఇక, భారీ వర్షాల కారణంగా అచ్చంపేట-మాదిపాడు రహదారిపైకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అమరావతి-విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.



## అస్తవ్యస్తంగా జిల్లాల విభజన పక్రియ

మొదటి పేజీ తరువాయి

చూస్తామని అన్నారు. సచివాలయంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశం ముగిసిన అనంతరం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం తొందరపాటు- చర్యలు, ఒత్తిళ్లతో జిల్లాల విభజన ప్రజలకు అనుకూలంగా చేయలేదు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ఉపంఘాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు వినతులిచ్చారు. ఆయా అంశాలపై సమావేశంలో చర్చించాం. ఈనెల 29, 30 తేదీల్లో మంత్రులం రెండు గ్రూపులుగా విడిపోయి జిల్లాల్లో పర్యటిస్తారని అన్నారు. 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సమావేశం ఏర్పాటు- చేస్తాం. ప్రజా ప్రతినిధులు, ప్రజలతో సమావేశమై వినతులు స్వీకరిస్తాం. సెప్టెంబర్ 2 నాటికి గ్రీవెన్స్ పూర్తి చేస్తాం. ప్రజలు తమ వినతులను ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇవ్వవచ్చని అన్నారు అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి సీఎం చంద్రబాబుకు నివేదిక ఇస్తాం. మంత్రివర్గంలో చర్చించిన తర్వాత సీఎం తుది నిర్ణయం తీసుకుంటారు. డిసెంబర్ చివరి నాటికి సరిహద్దుల మార్పుల పక్రియ పూర్తి చేస్తాం. జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్ సరిహద్దులను మాత్రమే మేం మార్చగలం. నియోజకవర్గాల్లో మార్పులు చేర్పులను ప్రస్తుతం చేయడం లేదు. కొత్త జిల్లాల ఏర్పాటుపైనా సమగ్రంగా చర్చిస్తాం అని అనగాని వివరించారు. జిల్లా కేంద్రాలు చాలా దూరంగా ఉండటం వల్ల ప్రజలు కష్టాలు పడుతున్నారు. కొన్ని ప్రాంతాలు జిల్లా కేంద్రానికి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. పరిపాలనా సౌలభ్యమే మాకు ముఖ్యం. ప్రజలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటాం. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, పోలవరం ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తాం అని మంత్రి వివరించారు. ఇదిలావుంటే సర్వేపల్లిని నెల్లూరులోనే కొనసాగించాలని మాజీమంత్రి సోమిరెడ్డి ఉపసంఘాన్ని కోరారు.

## రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా చేపల ఉత్పత్తి



మొదటి పేజీ తరువాయి

తోడ్పడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రొయ్యల రైతులకు కూటమి ప్రభుత్వం నుండి సంపూర్ణ మద్దతు, ధరల స్థిరీకరణ ఉటు-ందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ- తొలి

సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ఆక్వాకల్చర్ యూనిట్లు- తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. లైసెన్స్ జారీ పక్రియను సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. ఆక్వా రైతులకు మేలు జరిగేలా సుంకాల భారంపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని అచ్చెన్నాయుడు తెలిపారు. సుంకం తక్కువ ఉన్న దేశాలకు రొయ్యలను ఎగుమతి చేస్తే రైతులకు నష్టం వాటిల్లదని పేర్కొన్నారు. అలాగే.. చేపల ఎదుగుదలకు చికెన్ వ్యర్థాలను చేపల చెరువలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెరువుల యజమానులపై కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యరంగ అభివృద్ధికి పాటు-పడుతుందని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజలకు భయం పోయి.. జగన్‌కు పట్టుకుంది

మొదటి పేజీ తరువాయి

ఉద్రిక్తతలు సహజమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గతంలో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డిని సీబీఐ కూడా టచ్ చేయలేకపోయింది. అరెస్టు చేయడం సాధ్యం కాదని గతంలో నివేదికలు పంపారు. కానీ మా ప్రభుత్వంలో కానిస్టేబుల్ వెళ్లి అవినాష్‌రెడ్డిని అడ్డుకున్నారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారు. రేపు వచ్చే ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలి. అసెంబ్లీ ఫలితాలనే జగన్ ఇంకా స్వీకరించడం లేదు. ఓటమికి కారణాలు వెతుక్కోవడం వైకాపా నేతలకే చెల్లింది. పోలీసులు సరిగా పనిచేయడాన్ని ఆ పార్టీ భరించలేకపోతోంది. ఓట్ల చోరీకి మూలం వైకాపానే కదా. ఉరవకొండ, తిరుపతి, విశాఖ, పర్చూరును మర్చిపోయారా? మేం ప్రజలను నమ్ముకున్నాం.. మీరు దొంగ ఓట్లను నమ్ముకున్నారని మంత్రి పయ్యావుల వ్యాఖ్యానించారు. దొంగఓట్ల గురించి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ , మాణిక్యం ఠాగూర్ ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. వైసీపీ దొంగఓట్ల వ్యవహారాన్ని ఉరవకొండ నుంచి మొదలుపెట్టిందని గుర్తు చేశారు. తాము ప్రజల్ని నమ్ముకున్నామని, దొంగఓట్లను నమ్ముకోలేదని స్పష్టం చేశారు. ఈ దొంగఓట్ల విషయంలో వైసీపీ వారే.. హాట్ లైన్ ద్వారా రాహుల్ గాంధీకి చెప్పి నేర్పించినట్టు ఉందని పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీఏలో బలమైన, నమ్మకమైన భాగస్వామ్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఒకప్పుడు తమ పార్టీ మెంబరే అని తెలిపారు. మీకు కేసీఆర్ మధ్య సంబంధ బాంధవ్యాలు ఏమైపోయాయని, గిఫ్టులు రిటర్న్ గిఫ్టులు ఏమైపోయాయని విమర్శించారు. వైసీపీ నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారని పేర్కొన్నారు. రేపు వచ్చే పులివెందుల ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఇప్పుడు జాతీయ స్థాయిలో గొప్పలీడర్ అని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. మరో పదేళ్లపాటు- చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శచడం పక్కన పెట్టి వైసీపీ నేతలు వచ్చే ఎన్నికల బరిలో నిలిచేందుకు అర్హులుగా ఉంటారో లేదో చూసుకోవాలని పయ్యావుల హితవుపలికారు.

## నేడు పులివెందుల, ఒంటిమిట్ట ఓట్ల లెక్కింపు

**అమరావతి:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు గురువారం జరగనుంది. కడప పాలిటెక్నిక్ కాలేజీలో కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. పులివెందుల జడ్పీటీసీ కౌంటింగ్‌కోసం 10 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఒకే రౌండ్‌లో ఈ ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అదే విధంగా ఒంటిమిట్ల జడ్పీటీసీ ఎన్నికకు సంబంధించి 10 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ రెండు రౌండ్లలో కౌంటింగ్‌జరుగుతుంది. ఒక్కో టేబుల్‌పై 1,000 ఓట్లు లెక్కించేలా ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నానికి ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది. నిన్నటి ఎన్నికల్లో ఒంటిమిట్టలో 84.05 శాతం, పులివెందులలో 76.44 శాతం పోలింగ్ జరిగింది. అయితే ఇక్కడ భారీ రిగ్గింగ్‌జరిగిందని వైసీపీ ఆరోపిస్తోంది. ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని టీడీపీ చెబుతోంది.

## పేదలకు వైద్యం అందించాలన్నదే అమ్మ కోరిక

**అమరావతి :** పేదవారికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యం అందించడం తన తల్లి కోరిక అని హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ అన్నారు. అదే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిగా సేవలందిస్తోందని ఆయన చెప్పారు. లాభాపేక్ష లేని ఈ ఆసుపత్రి.. దాతల సహకారంతో నడుస్తుందన్నారు. అమరావతిలో బసవతారం క్యాన్సర్ ఆసుపత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందన్నారు. అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అంధకార పరిస్థితులు ఏర్పాడ్డాయన్నారు. దీంతో ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టలేకపోయినట్లు- చెప్పారు. ప్రస్తుతం ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు చేపట్టామన్నారు. వర్షం రూపంలో భగవంతుడు కూడా ఆశీస్సులు కురిపించాడని ఆనందం వ్యక్తంచేశారు. రాజధాని పరిధిలోని తుళ్లూరులో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ హాజరయ్యారు. తొలుత ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణకు ఆయన పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం బాలయ్యతో కలిసి పూజా కార్యక్రమంలో మోహనకృష్ణ పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారుల అప్రమత్తం - సబ్ కలెక్టర్ సమీక్ష



**బాన్సువాడ(సమయం న్యూస్ )** భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. వర్షాల ప్రభావం తగ్గించడానికి, ప్రాణ - ఆస్తి నష్టాలను నివారించడానికి ప్రతి శాఖ జాగ్రత్తగా పని చేయాలని ఆమె ఆదేశించారు. "ప్రజల ప్రాణ రక్షణే ప్రథమ కర్తవ్యమని" ఆమె స్పష్టం చేశారు.

ప్రజలకు ముందస్తు సూచనలు...సబ్ కలెక్టర్ ప్రజలకు వర్షపు నీరు నిలిచే లోతట్టు ప్రాంతాలకు వెళ్లకూడదని, పొంగిపొర్లుతున్న వాగులు, కాలువలు, కాజ్‌వేలను దాటరాదని సూచించారు. తాగునీరు, పొడి ఆహారం, కొవ్వొత్తులు లేదా టార్చ్‌లు, ముఖ్యమైన మందులు ముందుగానే నిల్వ చేసుకోవాలని, భారీ వర్షం %-% మె-రుపుల సమయంలో ఇంట్లోనే ఉండాలని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు లేదా దెబ్బతిన్న లైన్లను తాకరాదని ప్రజలకు జాగ్రత్తలు చెప్పారు.

మున్సిపల్ / స్థానిక పరిపాలన పాత్ర...నీటి ఎద్దడిని నివారించేందుకు కాలువలు, తుఫాను నీటి మార్గాలను తక్షణం శుభ్రపరచాలని, పంపులు, ఇసుక సంచులు, బారికేడ్లతో అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ఇళ్లను కోల్పోయే లేదా బయటపడే ప్రజల కోసం తాత్కాలిక ఆశ్రయాలను సిద్ధం చేయాలని సూచించారు.

పోలీసుల బాధ్యతలు...నీటితో నిండిన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు, చిక్కుకున్న ప్రజల రక్షణ, మరియు అత్యవసర పరిస్థితుల్లో ఇతర శాఖలతో సమన్వయం చేయడంలో పోలీసులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాత్రి %-% పగలు పహారా బలగాలను పెంచాలని సూచించారు.

విద్యుత్ శాఖ ...ప్రజలకు విద్యుత్ ప్రమాదాలపై ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని, వరదలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి, నీరు తగ్గిన వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు.

వ్యవసాయ శాఖ సూచనలు...రైతులు తమ పొలాల నుండి అదనపు నీటిని తొలగించి పంటలను రక్షించుకోవాలని, ఉత్పత్తులను తడవకుండా నిల్వ చేయాలని, వర్షాల తర్వాత పంటల్లో తెగుళ్లు, వ్యాధులపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

పశువైద్య పశుసంవర్ధక శాఖ....పశువులను ఎత్తైన ప్రదేశాలకు తరలించి, తగిన మేత మరియు శుభ్రమైన నీరు అందించాలి. నీటి ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా టీకాలు వేయాలని సూచించారు.

ఆరోగ్య శాఖ జాగ్రత్తలు...ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రధాన ఆరోగ్య కేంద్రాల్లో తగినంత మందులు, %ూ=ూ%, ప్రథమ చికిత్స సామగ్రి నిల్వ చేసి, కలరా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి నీటి ద్వారా వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొబైల్ వైద్య బృందాలను ప్రభావిత గ్రామాలకు పంపాలని సూచించారు.

గ్రామీణ నీటి సరఫరా...%నీటి వనరులు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయడం, అవసరమైతే నీటి ట్యాంకర్లు అందించడం వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అగ్నిమాపక % అత్యవసర సేవలు...రెస్క్యూ బోట్లు, తాళు ,, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచి, అవసరమైన చోట శోధన %-% రక్షణ చర్యలు చేపట్టాలని, పడిపోయిన చెట్లు, శిధిలాలను తొలగించడంలో సహాయం చేయాలని సూచించారు.

ప్రజల సహకారం అవసరం...సమావేశం ముగింపు సందర్భంగా సబ్ కలెక్టర్ "ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది, కానీ ప్రజలు కూడా జాగ్రత్తలు పాటించాలి" అని పిలుపునిచ్చారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో స్థానిక పరిపాలన, పోలీసు లేదా సంబంధిత శాఖల హెల్ప్‌లైన్ నంబర్లకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.

# తెలంగాణ పై క్లౌడ్ బరస్ట్.. 2 రోజులు బయటకు రావొద్దు

## హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ అధికారులు..



**శేరిలింగంపల్లి ఆగస్టు 13 సమయం న్యూస్. :** తెలంగాణలో బుధవారం నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది. మరో రెండు రోజులు..ఆకాశానికి చిల్లు పడేలా క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశాలున్నాయి. దీంతో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లో భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం స్కూల్లకు సెలవులు ప్రకటించింది. అటు ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులకు ఇంటి నుంచి పని చేసుకోనివ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

మరోవైపు తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. 5 జిల్లాలకు రెడ్ అలర్ట్, 9 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ. యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడతాయని పేర్కొంటూ వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షం కురిసే వీలుందని తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.అయితే కొన్ని స్కూళ్లు మాత్రం ప్రభుత్వం ఉత్తర్వులు ఉల్లంఘిస్తూ వర్షాల నేపథ్యంలో స్కూల్లకు రాని పిల్లలతో పాటు టీచర్లను వేధిస్తోంది. విద్యార్థులకు ఇంటర్నల్ మార్కులు.. ఉపాధ్యాయులకు జీతాలు కట్ చేస్తామని బ్లాక్ మెయిల్ కు దిగుతున్నారు. ప్రభుత్వ విద్యాశాఖాధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, పేరెంట్స్ కోరుతున్నారు.మరోవైపు ఐటీ కంపెనీలు కూడా ప్రభుత్వం చెబితే మేం వినేది ఏంటి అన్న తరహాలో ప్రవర్తిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఫ్రీగా భూమి తీసుకొని ఐటీ కంపెనీలు పెట్టిన వాళ్లు..ప్రభుత్వం చెబుతున్నా వినకుండా తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం ఆప్షన్ ఇవ్వడం లేదు. కావాలనే వర్షాల్లో భారీ ట్రాఫిక్ నడమ తమ ఉద్యోగులు ఆఫీసులకు రావాల్సిందే అని హుకుం జారీ చేస్తున్నాయి. ఎమర్జెన్సీ సేవలు మినహా ఇలాంటి క్లిష్ట సమయంలో మానత్వం పట్టించుకోకుండా ప్రవర్తిస్తున్న ఐటీ కంపెనీలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయా కంపెనీల ఉద్యోగులు కోరుతున్నారు.

# వృద్ధులు,దివ్యాంగుల అర్జీలను సత్వరం పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయ



**మహబూబ్ నగర్ ఆగస్టు13( సమయం న్యూస్). :** వృద్ధులు,దివ్యాంగుల సమస్యలను జాప్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి నెల మొదటి బుధవారం జరిగే వృద్ధుల,దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన రెండో బుధవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. 19 మందిఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రతి నెలా మొదటి బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమంలో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సంబంధింత అధికారులతో సమస్యలు తప్పక పరిష్కారమవుతాయని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ సంధర్భంగా వృద్ధులు, దివ్యాంగులు వివిధ సమస్యలపై అర్జీలను కలెక్టర్ కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. కృష్ణ, డి. ఆర్. డి .ఏ అదనపు శారద, గృహ నిర్మాణ శాఖ పి డి. వైద్యం భాస్కర్, అర్బన్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**శేరిలింగంపల్లి ఆగస్టు 13 సమయం న్యూస్.( కే.బి. రాజు):** ఎన్నికల సంఘం ఓటు చోరీ"కి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎల్ఓపీ నేత రాహుల్ గాంధీకి మద్దతుగా బుధవారం చందానగర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐకమత్య కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపెటి జైపాల్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,మహిళా కాంగ్రెస్ సోదరీమణులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆచూకీ తెలపండి...



**శేరిలింగంపల్లి ఆగస్టు 13 సమయం న్యూస్, :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ పీజేఆర్ స్టేడియం సమీపంలోని మలబార్ గ్రాండ్ మా గత 24వ తేదీ 4నెల 2025 రోజున రాధ బసంతి గ్రాండమా సమీప ప్రాంతం నుండి మతిస్థిమితం లేక తప్పిపోయిందని చందానగర్ పోలీసులు తెలిపారు, కథనం ప్రకారం రాధా బసంతి కొన్ని రోజుల నుండి ఆరోగ్య పరిస్థితి బాగాలేక అనుకోని సమయంలో 24. నాలుగవ నెల 2025 రోజున ఇంట్లో వారికి చెప్పకుండా వెళ్ళిపోయిందని ఇది గమనించిన బంధువులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు, ఈ మేరకు మహిళా ఆచూకీ కోసం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. స్థానిక ఫోన్ నెంబర్ 9037908988. ఫోన్ చేయాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వధించిన పర్వతగిరి మండల మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్ :** పర్వతగిరి మండలం రావూరు గ్రామానికి చెందిన చీకటి ఎల్లగౌడ్ - యాకలక్ష్మి దంపతుల కుమారుడు పుల్లూరి దిలీప్ గారి బావమరిది రాజేష్ - దివ్య ల వివాహ మహోత్సవానికి హాజరై ఆశీర్వదించారు ..

వీరితో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపఅధ్యక్షులు చింతల శ్రీనివాస్ , గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు , మండల సీనియర్ నాయకులు రంగు కుమార్ గౌడ్ ( ఫెర్టిలైజర్ ) ధోనికేన దయాకర్ , సాక్షి రిపోటర్ తీగల వీరస్వామి , జనగాం శ్రీనివాస్ , ఊరుకొండ కుమార్ , యూత్ సోషల్ మీడియా చిన్నపెల్లి అజయ్ ఉన్నారు

# అభివృద్ధి పథంలో భారతి నగర్ డివిజన్

## 97 లక్షలతో సి.సి. రోడ్ పనులకు శంకుస్థాపన



**శేరిలింగంపల్లి ఆగస్ట్ 13 సమయం న్యూస్. :** నియోజకవర్గ పరిధిలోని భారతి నగర్ డివిజన్ ఓల్డ్ ఏం.ఐ.జీ కాలనీలో సుమారు 97 లక్షల వ్యయంతో చేపట్టబోయే సి.సి. రోడ్ పనులకు బుధవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సంయుక్తంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రోడ్డు వేసే సమయంలో స్లోప్స్‌ను సక్రమంగా పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డివిజన్ అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా కొనసాగుతోందని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, నాగమణి, మాజీ సొసైటీ డైరెక్టర్లు నారాయణ గౌడ్, సుబ్బారావు,నీలకంఠ, సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్,బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు సంపత్ గౌడ్, సురేందర్, చిన్న, శ్రీనివాస్, లక్ష్మి ,రవి సంగమ్మ ,సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం , ఆగస్టు 13 : ( సమయం న్యూస్ ) :** పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం ఏన్కూరు, తల్లాడ మండలాల తహసిల్దార్ కార్యాలయాలు, ఏన్కూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భం గా. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి , పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో డైనింగ్ హాలు, కిచెన్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు సిహెచ్. శేషగిరిరావు, వి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యువెలరీ షాప్ యజమానులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసుకోవాలి

తమ వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

జిల్లా వ్యాప్తంగా ఉన్న జ్యువెలరీ వ్యాపారస్తులతో

సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు13( సమయం న్యూస్). :** ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఉన్న జ్యువెలరీ షాప్ యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని కొత్తగూడెం పట్టణంలోని ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల జ్యువెలరీ షాపుల యజమానులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వారికి పలు సూచనలు చేశారు.బంగారు నగల దుకాణాల యజమానులు వారి దుకాణాలలో మరియు పరిసర ప్రాంతాల్లో పకడ్బందీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు.దొంగతనాలకు పాల్పడిన నిందితుల వద్ద నుండి ఆభరణాలను కొనుగోలు చేయకూడదని,ఎవరైనా దొంగసొత్తును కొనుగోలు చేస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.వ్యాపారస్తులు దొంగతనాలు జరగకుండా అరికట్టడానికి పోలీసు వారు సూచనలను పాటిస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బంగారు నగలు వ్యాపారస్తులు తమ దుకాణాల పరిసరాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.తమ తమ దుకాణాలలో పనిచేసే వ్యక్తుల గురించి,వారి ప్రవర్తన గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వారిని పనిలో పెట్టుకోవాలని సూచించారు.తమ దుకాణాల చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే వారి కదలికలపై కూడా సరైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఎక్కువ మొత్తంలో బంగారు ఆభరణాలను తమ దుకాణాలలో ఉంచవలసి వచ్చినప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.తమ వ్యాపార సముదాయాల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో గస్తీని పెంచుకోవాలన్నారు.ఇప్పటివరకు జిల్లాలో జరిగిన పలు దొంగతనాల కేసుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా మరియు పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఆధారంగా నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేకూర్చడం జరిగిందని అన్నారు.దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసు వారికి సహకరించాలని కోరారు.అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న బంగారు నగల దుకాణాల యజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పి చంద్ర భాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీసిఎస్ సీఐ రమాకాంత్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,3టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సాత్నాల ప్రాజెక్ట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ అఖిల్ మహాజన్

అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు





**ఆదిలాబాద్ ఆగస్టు13( సమయం న్యూస్) :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం రోజున సాత్నాల ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించారు. ప్రాజెక్టులో నీటిమట్టాన్ని స్వయంగా పరిశీలించి, ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని , భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆన్నారు.అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా కలెక్టర్ ఎస్పీ మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారి విఠల్, AE లు, తదితరులు ఉన్నారు.

# జిల్లాలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసేందుకు స్పెషల్ డ్రైవ్ ద్వారా చర్యలు

- మూగజీవాలకు జిల్లాలో 1, లక్ష 42 వేల బ్లూ టంగ్ వ్యాధి వ్యాక్సిన్ పూర్తి
- పశువులకు 45,000 ముద్ద చర్మవ్యాధి టీకాలు అందుబాటులో
- పశు వైద్యశాలలో అన్ని రకాల మందులు, వ్యాక్సినేషన్ అందుబాటులో ఉన్నాయి
- పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చర్యలు తీసుకోండి:
- వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ఆగస్టు13( సమయం న్యూస్). :** పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం చిలిపి చెడు మండలం బండ పోతంగల్ గ్రామంలో నిర్వహించిన పశువుల టీకాలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పశువైద్యులతో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూగజీవాలకు వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 1,42,000 పశువులకు సంబంధించి బ్లూ టంగ్ వాక్సినేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని, ముద్ద చర్మవ్యాధి 45,000 టీకా అందుబాటులో ఉంచుకొని ఈ వ్యాక్సినేషన్ సంబంధించి 80% కార్యక్రమం పూర్తి చేశామని చెప్పారు.పశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశు వైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, పశు రైతులు తమ పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.అనంతరం పాల ఉత్పత్తిని పెంచే మినరల్ మిక్చర్, క్యాల్షియం ప్యాకెట్స్ పశు గ్రాస విత్తనాలు కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య, నర్సాపూర్ ఏడి జనార్ధన్ చిట్కుల్ పశు వైద్యాధికారి వినోద్ ఇతర వైద్యాధికారులు ప్రియాంక, గీతా మాధురి, రైతులు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్



మెదక్ ఆగస్టు13( సమయం న్యూస్). : ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి వరద ప్రభావ ప్రాంతాల పరిశీలన చేసిన కలెక్టర్. గర్భిణీ స్త్రీలను ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించాలి. బ్రిడ్జిలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళరాదు . అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దు. కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 276155 జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయని ఈ వరదల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. జిల్లా ఎస్పీ పరి తోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ బుధవారం జహీరాబాద్ నుండి బూచినెల్లి గ్రామం వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. నారింజ వాగు నుండి వచ్చే వరదను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు, నారింజవాగు పరివాహక ప్రాంతం వివరాలను తెలిపే మ్యాపు ద్వారా కలెక్టర్కు వరద ఉధృతిని వివరించారు. భారీ వర్షాల కారణంగా జహీరాబాద్ న్యాల్కల్ తదితర ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను కలెక్టర్ ఎస్పీలు సమీక్షించారు. భారీ వర్షాలు ఈదురుగాలును వరద ప్రవాహాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నదులు ,వాగులు ,చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జ్ ల వద్దకు ప్రజలు వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప , ప్రయాణాలు చేయకూడదని సూచించారు . అన్ని శాఖల అధికారులు సిబ్బంది, తమ కార్యస్థానాలలో అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు , గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీలు న్యాల్కల్ మండలం నారింజ వాగుకు వర్షానికి వచ్చే వరదను కలెక్టర్ ఎస్పీలు పరిశీలించారు. నారింజ ప్రాజెక్టు నీటి సామర్థ్యం ఎంత ఉంది అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు వాగు దగ్గరికి ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. వాగు కు వరద ఏ ప్రాంతాల నుండి వస్తుంది వరద ఉధృతి ఎంత ఉండొచ్చు అనే విషయాలను నీటిపారుదల శాఖ అధికారులు నరింజ వాగు ప్రవహించే ఏరియా ను మ్యాపు ద్వారా వివరించారు.ఈ సందర్భంగా మండలంలోని రాయిపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి బ్రిడ్జిలు జిల్లా కలెక్టర్ ఎస్పీలు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా అడ్డంకులు రహదారిలో దెబ్బతినే ప్రమాదం ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

భారీ వర్షాలు దృష్ట్యా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వర్షాల వల్ల ఇబ్బందులు కలిగిన వరద పరిస్థితిలో ఉంటే వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 – 276155 కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య , బూచి నెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలను గుర్తించి వర్షాల కారణంగా అనుకోని అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే వారిని సమీప ఆసుపత్రులకు తరలించాల్సిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భముగా జహీరాబాద్ ఆర్డీఓ రాం రెడ్డి , తహసీల్దార్ దశరథ్ ,నీటిపారుదల శాఖ అధికారులు ,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు వెంట ఉన్నారు

# పారదర్శకత కోసమే సమాచార హక్కు చట్టం.

రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా.చంద్రశేఖర్ రెడ్డి.



నిర్మల్ ఆగస్టు13( సమయం న్యూస్) : పాలనలో పారదర్శకత కోసమే సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను తప్పనిసరిగా ప్రదర్శించాలని రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ డా. చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర సమాచార కమిషనర్ ఆధ్వర్యంలో పీఐవో అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో సమాచార కమిషనర్లు పర్వీన్, భూపాల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు. ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో నిర్మల్ ఒకటన్నారు. పీఐవో అధికారులు ప్రజలకు సమయానికి, పూర్తి సమాచారాన్ని అందించాలి అని సూచించారు. దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. సమాచారాన్ని దాచిపెట్టడం, తప్పుడు సమాచారం ఇవ్వడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ శాఖలు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. నిర్మల్ జిల్లాలో ఆర్టీఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలోని అన్ని పీఐవో అధికారులు చట్టపరమైన నిబంధనలను పూర్తిగా అనుసరించాలి అని పేర్కొన్నారు.

రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు పర్వీన్, భూపాల్ మాట్లాడుతూ, ఆర్టీఐ చట్టం సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత పీఐవో, ఏపీఐవోలదేనన్నారు. కమిషన్ ఏర్పాటు తర్వాత 18 వేల కేసుల్లో 2300కుపైగా పరిష్కరించామన్నారు. అనంతరం స.హ. చట్టంపై సందేహాలను నివృత్తి చేశారు. సదస్సులో పీఐవో అధికారులకు సమాచార హక్కు చట్టం నిబంధనలు, దరఖాస్తుల పరిష్కార విధానం, అప్పీల్ ప్రక్రియపై పవర్ పెయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. అనంతరం కమిష నర్లను జ్ఞాపికలతో కలెక్టర్, అధికారులు సత్కరించారు. సమావేశానికి ముందు కలెక్టరేట్ ప్రాంగణంలో కమిషనర్లు, కలెక్టర్ మొక్కలు నాటి నీరుపోశారు. సదస్సు అనంతరం, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ ఆధ్వర్యంలో వివిధ సమాచార హక్కు దరఖాస్తులు, అప్పీల్స్‌పై ఇయరింగ్ (విచారణ) నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, పిఐఓ లు, ఎపిఐఓలు, పాల్గొన్నారు.

# సిటీలో ఈ ఏరియా వాళ్లకు దబిడి దిబిడే

- కుండపోత వర్షం అంటూ బల్దియా అలర్ట్
- విద్యుత్ అంతరాయం జరగవచ్చు,
- వీధుల్లో జలమయమయ్యా అవకాశం...



**శేరిలింగంపల్లి ఆగస్టు 13 సమయం న్యూస్. :** సిటీలోని ఈ ప్రాంతాలలో అత్యంత భారీ కుండపోత వర్షం పడే అవకాశం ఉందని జి.ఎచ్. ఎం. సి హెచ్చరికలు జారీ చేసింది,2025, ఆగస్ట్ 13వ తేదీ బుధవారం రాత్రి.. సిటీ మొత్తం భారీ వర్షం ఉన్నా.. అతి భారీ వర్షాలు మాత్రం బల్దియా నార్త్ ఏరియాలలో పడతాయని వార్నింగ్ ఇచ్చింది.అతి భారీ వర్షాలు పడే ఏరియాలు బల్దియా నార్త్ ఏరియాలు.. అంటే కూకట్ పల్లి, మూసాపేట, కుత్బుల్లాపూర్, గాజులరామారం, ఆల్వాల్ ఏరియాల్లో ఈ రాత్రి కాళరాత్రినే అనే హెచ్చరికలు వస్తున్నాయి. 20 సెంటీమీటర్ల వరకు వర్షం పడే ఛాన్స్ ఉందని వార్నింగ్ ఇచ్చింది జీహెచ్ఎంసీ. జీహెచ్ఎంసీ నార్త్ ఏరియాల్లో.. అంటే ఈ ప్రాంతాల్లో అతి భారీ వర్షంతోపాటు ఈదురుగాలులు ఉంటాయని హెచ్చరించింది. ఆ సమయంలో కరెంట్ పోతుంది.. చెట్లు కూలిపోవచ్చు.. విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవచ్చు.. రోడ్లు జలమయం అవుతాయని ముందుగానే అలర్ట్ ఇచ్చింది జీహెచ్ఎంసీ.జీహెచ్ఎంసీ నార్త్ ప్రాంతంలో ఉండే కూకట్ పల్లి, మూసాపేట, కుత్బుల్లాపూర్, గాజులరామారం, ఆల్వాల్ ప్రాంతాల్లో ఉండే జనం ముందుగానే అప్రమత్తం అవ్వండి. అన్ని పనులు ముగించుకుని త్వరగా ఇళ్లకు చేరండి. కరెంట్ పోవచ్చు.. రావటానికి చాలా సమయం పడుతుంది.. ఛార్జింగ్ లైట్లు రెడీ చేసుకోండి.. కొవ్వొత్తులు పెట్టుకోండి. సెల్ ఫోన్లను ముందుగానే ఫుల్ ఛార్జ్ పెట్టుకోండి. మీ ఇల్లు లేదా అపార్ట్ మెంట్ లోకి నీళ్లు వచ్చే అవకాశం ఉంటే మాత్రం ముందుగానే వాహనాలను సురక్షితమైన ప్రాంతాల్లో పార్క్ చేసుకోండి.హైదరాబాద్లో ఐటీ ఉద్యోగులకు 'వర్క్ ఫ్రం హోం'. తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు బుధవారం అంటే.. 2025, ఆగస్ట్ 13వ తేదీ.. బుధవారం రాత్రి ఈ ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు.. అంటే 20 సెంటీమీటర్ల వరకు వర్షం పడే అవకాశం ఉండటంతో.. లోతట్టు ప్రాంతాలు మునిగిపోవచ్చు. రోడ్లపై నీళ్లు నిలిచిపోవచ్చు. వాహనదారులు అప్రమత్తంగా చూసుకుని వెళ్లండి. ఈ సమాచారం అంతా జీహెచ్ఎంసీ ఇచ్చిందే.. ముందస్తుగా అప్రమత్తం అవ్వండి.. ఇప్పటికే ఇందుకు సంబంధించి జీహెచ్ఎంసీ డిజాస్టర్ టీమ్స్ రెడీగా ఉన్నాయి. మీరూ అప్రమత్తంగా ఉంటే ఈ గండం నుంచి ఈజీగా.. ప్రశాంతంగా గట్టెక్కొచ్చు.

# జీహెచ్ఎంసీ యంత్రాగం..హై అలర్ట్

- వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో జోనల్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్ ల పర్యటనలు
- ఎప్పటికప్పుడు క్షేత్ర పరిస్థితులను మానిటర్ చేస్తున్న కమిషనర్
- క్షేత్ర స్థాయిలో ప్రజా ఇబ్బందుల పై ప్రత్యేక దృష్టి,పరిష్కారం
- ట్రాఫిక్ చోకింగ్ పాయింట్ లపై ప్రత్యేక దృష్టి
- పోలీస్,హైడ్రా సమన్వయంతో
- శిథిలావస్థకు చేరి, ప్రమాదకరంగా మారిన భవనాలలో నివాసితుల తరలింపు
- జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లోని కంట్రోల్ రూం తనిఖీ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్.



**హైదరాబాద్, ఆగస్టు 13( సమయం న్యూస్). :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అధిక వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు జీహెచ్ఎంసీ యంత్రాగం సర్వసన్నద్ధంగా ఉందని కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.బుధవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లోని కంట్రోల్ రూం ను కమిషనర్ తనిఖీ చేశారు. ఫిర్యాదులు పై ఆరా తీశారు. కంట్రోల్ రూం కార్యకలాపాలను సమీక్షించారు. 24%7 అప్రమత్తంగా ఉండాలని కంట్రోల్ రూం సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ....గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో మోడరేట్ వర్షాలు కురుస్తున్నాయనీ..... ఈ రోజు సాయంత్రం నుండి అధిక వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసిందన్నారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ ఉద్యోగులకు సెలవులు రద్దు చేశామని చెప్పారు.ఉన్నత అధికారులను హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఆదేశించామన్నారుఇప్పటికే జోనల్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్ లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూపరిస్థితిని గమనిస్తూ అపసవ్యతలను చక్కదిద్దుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారని అన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు శిథిలావస్థకు చేరిన భవనాల లో నివాసం ఉంటున్న ప్రజలను ఖాళీ చేయిస్తున్నారు.పౌరుల ఫిర్యాదులపై స్పందించేందుకు, సహాయక కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా చేపట్టేందుకు పోలీస్, హైడ్రా, విద్యుత్, జలమండలి, మెట్రో రైలు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సమన్వయంతో నగరంలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రిలీఫ్ కార్యకలాపాలను డిప్యూటీ కమిషనర్, స్థానిక తహసీల్దార్ లు చూసుకుంటున్నారు.జీహెచ్ఎంసీ కి అప్లికేషన్ , కంట్రోల్ రూమ్, మీడియం ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదుల పై సత్వరమే స్పందిస్తున్నామని చెప్పారునాలా ల వద్ద రక్షణ చర్యలు చేపట్టామనీ ప్రజలు లోతట్టు ప్రాంతాల లోకి వెళ్లకూడదని కమిషనర్ సూచించారు.

### అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు

నగరంలో వర్షాల నేపథ్యంలో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు.

నగర ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దనీ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### మ్యాన్ హోల్ లను తెరవద్దు

మ్యాన్ హోల్ లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దు అని కమిషనర్ జీహెచ్ఎంసి , జలమండలి, హైడ్రా సిబ్బంది , ప్రజలకు సూచించారు. మ్యాన్ హోల్ పై ఏమైనా ఫిర్యాదులు ఉంటే జీహెచ్ఎంసి కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలన్నారు.

### ట్రాఫిక్ ఫ్లో సజావుగా సాగేలా చర్యలు

ట్రాఫిక్ చోకింగ్ పాయింట్ లపై ప్రత్యేక ఫోకస్ పెట్టాం. ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీస్, హైడ్రా తో సమన్వయం చేసుకుంటున్నాం. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా కృషి చేస్తున్నామని చెప్పారు. భూగర్భ సంపుల నిర్మాణంతో వాటర్ లాగింగ్ కాకుండా చేశామన్నారు. తద్వారా ట్రాఫిక్ జామ్ లు తగ్గాయని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రాంతాల్లో భూగర్భ సంపులను నిర్మిస్తామని కమిషనర్ తెలిపారు.

# ప్రభుత్వ కళాశాలలో ఏకరూప దుస్తులు పంపిణీ

- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం.
- జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్





**పటాన్ చెరు (జిన్నారం), ఆగస్టు 13, సమయం న్యూస్.**

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారం లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధానాచార్యులు కళింగ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక సీఐ నయీముద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ నయీముద్దీన్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులలో సమానత్వ భావం పెంపొందించేందుకు ఏకరూప దుస్తులు ఎంతో అవసరమని ఆయన అన్నారు. విద్యార్థులు యూనిఫామ్స్ లో ఉండడం వల్ల హెచ్చుతగ్గు భావనలు ఉండవని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ కళాశాలలో సకల సౌకర్యాలతో ప్రభుత్వం విద్యార్థులకు విద్యాబోధనలు చేసే అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన అన్నారు. ఇట్టి అవకాశాలను సద్వినియోగ పరచుకొని ఉన్నతమైన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా యువత చెడు మార్గాలకు వెళ్లకుండా, సక్రమమైన మార్గంలో ఉండాలని ఆయన సూచించారు. నేటి సమాజంలో మాదకద్రవ్యాల వాడకం రోజురోజుకు పెరుగుతుందని ఆయన తెలిపారు. యువత పెద్ద ఎత్తున మాదకద్రవ్యాల వైపు దృష్టి మళ్లిస్తున్నారని ఆయన అన్నారు. ఇలా చేయడం వల్ల విద్యార్థి దశలోని చెడు వ్యసనాలకు బానిసలై, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. మన కళాశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఆరోగ్య పూరిత సమ సమాజ నిర్మాణం విద్యార్థుల బాధ్యత అని అన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వారాయి పరిశ్రమ సౌజన్యంతో స్కూలు విద్యార్థులకు బూట్ల పంపిణీ




**పటాన్ చెరు (జిన్నారం), ఆగస్టు 13,సమయం న్యూస్ :** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని వావిలాల గ్రామంలో వారాయి పరిశ్రమ యజమాని నాగేష్ ముదిరాజ్ సహకారంతో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని సుమారు 300 మంది విద్యార్థిని విద్యార్థులకు బూట్లు, సాక్సుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, గడ్డపోతారం మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామయ్య, స్థానిక సీఐ నయీముద్దీన్ లు పాల్గొన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు షూస్ ,సాక్సులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రవీంద్ర గౌడ్ మాట్లాడుతూ వారాయి కంపెనీ విద్యార్థులకు చేయూతనిచ్చి విద్యార్థులకు సమానత్వ భావాలను పెంచేందుకు కృషి చేయడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందరి సహాయ సహకారాలతో సకల సౌకర్యాలు కల్పిస్తూనామన్నారు.పాఠశాలలో చదివే విద్యార్థులు సౌకర్యాలను ఉపయోగించుకొని వారి భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ నవనీత్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి కిషన్



**పటాన్ చెరు (జిన్నారం), ఆగస్టు13, సమయం న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి కిషన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా 73వ రోజు బుధవారం వందరోజుల ప్రణాళిక కార్యక్రమం ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీ పార్కులో చెట్లు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిషన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం అనివార్యమని ఆయన అన్నారు. మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటికి ఒక మొక్కను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.మున్సిపల్ పరిధిలో గల డంప్ యార్డును సందర్శించడం జరిగింది. మున్సిపల్ సిబ్బంది తో కలిసి యాంటీ డ్రగ్స్ మాస్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించి, ఆంటీ డ్రగ్స్ పై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి పీ వీరేంద్ర, ఈ ఈ సత్యనారాయణ, మేనేజర్ మల్లికార్జున్, రెవెన్యూ అధికారి నర్సింలు, ఏఈ కిష్టయ్య, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం మున్సిపాలిటీలో మంచినీటి బిల్లులు కట్టొద్దు

### ఎమ్మెల్సీ అంజిరెడ్డి సహకారంతో నేటి నుంచి ఉచిత మంచినీటి సరఫరా

### బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**పటాన్ చెరు (జిన్నారం), ఆగస్టు 13, సమయం న్యూస్ :** సంగారెడ్డికి బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఇకనుండి మంచినీటి బిల్లులు కట్టొద్దని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మున్సిపాలిటీ ప్రజలు స్థానిక కాలుష్య కారకా పరిశ్రమలతో త్రాగునీరు పూర్తిగా కలుషితమైందని అన్నారు. దీనికి సంబంధించి హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లై ఎండి అశోక్ కుమార్ ఐఏఎస్ తో స్థానిక ఎమ్మెల్సీ అంజిరెడ్డి చర్చించి, ఈ ప్రాంతంలో పూర్తిగా ఉచితంగా త్రాగునీటి సరఫరా చేయాలని కోరడం జరిగింది. దీనికి ఆయన స్థానికులంగా స్పందించి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాంతాలలో ఉచిత మంచినీటి సరఫరా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో నీటి పన్ను రూపేన ప్రతి సంవత్సరం 17 కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు ఈ ప్రాంతంలో కలుషిత నీరు సరఫరా చేస్తూ కూడా ఇంత పెద్ద మొత్తంలో నీటి పనులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. ఇకనుంచి నల్లాలకు మీటర్లు పెట్టిన, స్థానిక ప్రజలు ఎవ్వరు కూడా నల్ల బిల్లులు కట్టవద్దని ఆమె సూచించారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే స్థానిక బిజెపి నాయకులకు సమాచారం ఇవ్వవలసిందిగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ బిజెపి ప్రెసిడెంట్ ఆనంద్ కృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు టి రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అఖిల్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అరుణ్, బిజెపి కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

**7 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, ఆగస్టు 13, సమయం న్యూస్ :** ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల శోభ, గుమ్మడిదల గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు కంచర్ల శోభ వైద్య చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయలు, మహేష్ యాదవ్ చికిత్స నిమిత్తం రెండు లక్షల 50వేల రూపాయలు ఎల్ఓసిలు మంజూరయ్యాయి. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎల్ఓసిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు.

# ఉద్యోగ అవకాశాలలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించండి

**పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సిఎస్ఆర్ నిధులు కేటాయించండి**

**బిహెచ్ఇఎల్ ఈడీని కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు(రామచంద్రపురం) , ఆగస్టు 13, సమయం న్యూస్ :** ఉద్యోగ అవకాశాలలో అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత కల్పించాలని బిహెచ్ఇఎల్ పరిశ్రమ యాజమాన్యాన్ని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. బుధవారం బిహెచ్ఎల్ పరిశ్రమ అడ్మిన్ కార్యాలయంలో పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చించారు. ప్రధానంగా పరిశ్రమలో చేపడుతున్న ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పిస్తే నిరుద్యోగ సమస్యతోపాటు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఈడి భరణి రాజా ఇటీవల 515 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని,అర్హత కలిగిన నిరుద్యోగులు అందరూ సెప్టెంబర్ 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పటాన్ చెరు నియోజకవర్గానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ భవన నిర్మాణం కోసం సిఎస్ఆర్ ద్వారా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. దీంతోపాటు ఇక్రిస్సాట్ ఫెన్సింగ్ ఏరియాలో గల పురాతన దేవాలయాన్ని పునర్నిర్మానం చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల భవనం నిర్మాణం పూర్తయితే స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు.త్వరలోనే సంస్థ ఉన్నత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బీహెచ్ఈఎల్ పరిశ్రమ భరణి రాజ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బిహెచ్ఈఎల్ ఏజిఎం సురన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా ముందుకు

**6.50 కోట్లతో 33/11 కేవీ ఇండోర్ సబ్ స్టేషన్**

**నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, ఆగస్టు 13, సమయం న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీ సమీపంలో 6.50 కోట్ల రూపాయల అంచనా బేగంతో నిర్మించి తలపెట్టిన 33/11 కేవీ ఇండోర్ సబ్స్టేషన్ పనులకు బుధవారం స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అవసరాలను గుర్తించి నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. సమస్యల పరిష్కారానికి ముందుండి, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ట్రాన్స్ కో డిఈ భాస్కరరావు ,ఏడి సంజయ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలలో మసిబారుతున్న బాల్యం

- కానరానీ చట్టాలు...
- పట్టించుకోని అధికారులు...
- విద్యా. వైద్యానికి ఆమడ దూరంలో బాల కార్మికులు.





**శేరిలింగంపల్లి ఆగస్టు 13 సమయం న్యూస్ (కె.బి.రాజు)**

ఇటుక బట్టీల పరిశ్రమలో బానిసత్వం యొక్క "భయంకరమైన" స్థాయిలను ఒక కొత్త నివేదిక డాక్యుమెంటరీ వెల్లడిస్తుంది. కార్మికులను బానిసత్వ చక్రంలో ఉంచే చెల్లింపు వ్యవస్థను సూచిస్తుంది.యాంటీ-స్లేవరీ ఇంటర్నేషనల్ దాని భాగస్వాములు రూపొందించిన ఒక కొత్త నివేదిక డాక్యుమెంటరీ భారతదేశ ఇటుక బట్టీల పరిశ్రమలో బానిసత్వం యొక్క "భయంకరమైన" స్థాయిలను వెల్లడిస్తుంది, వీటిలో రుణ-బాండేజ్ బాల బానిసత్వం యొక్క స్థానిక ఉనికి కూడా ఉంది.భారతీయ ఇటుక బట్టీలలో బాండెడ్ లేబర్ నివేదిక కవర్ పూర్తి నివేదికను "భారతదేశంలోని ఇటుక బట్టీలు, చెల్లింపు వ్యవస్థలో బానిసత్వం: న్యాయమైన వేతనాలు, మంచి పని బానిసత్వ నిర్మూలన కోసం పోరాటంలో ముందుకు సాగడం ఈ నివేదిక భారతదేశంలోని పంజాబ్ అంతటా కార్మికులను ఇటుక బట్టీలను సర్వే చేసింది, నియామకం చెల్లింపు వ్యవస్థలు ఈ బానిసత్వ చక్రానికి మద్దతు ఇస్తున్నాయని, కాలానుగుణ వలస కార్మికులను సంవత్సరం తర్వాత సంవత్సరం బంధన శ్రమలో బంధిస్తున్నాయని కనుగొంది.ఇటుక బట్టీల్లో పనిచేసే 96% మంది రుణాలు తీసుకున్నారని, వారందరికీ ఎనిమిది నుండి పది నెలల పాటు మొత్తం సీజన్లో జీతాలు నిలిపివేయబడ్డాయని నివేదిక కనుగొందిబీ వేసవి నెలల్లో సగటున రోజుకు పద్నాలుగు గంటలు పని చేయాల్సి వస్తుంది. పద్నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 65% నుండి 80% మంది వేసవి నెలల్లో రోజుకు సగటున తొమ్మిది గంటలు పని చేస్తున్నారు.ఈ పద్ధతులు భారీ సంఖ్యలో ప్రజలను ప్రభావితం చేస్తాయి, భారతదేశంలో కనీసం 100,000 ఇటుక బట్టీలు పనిచేస్తున్నాయని అంచనా వేయబడింది, వీటిలో 23 మిలియన్ల మంది కార్మికులు పనిచేస్తున్నారు.

భారతీయ ఇటుక బట్టీలలో భయంకరమైన స్థాయిలో బాండెడ్ లేబర్ బాల కార్మికులను మేము కనుగొన్నాము. చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్లకుండా, రసాయనాలతో నిండిన దుమ్ము, ధూళి గాలిలో రోజుకు తొమ్మిది గంటలు పనిచేస్తున్నారు" అని యాంటీ-స్లేవరీ ఇంటర్నేషనల్ యొక్క ఆసియా ప్రోగ్రామ్ మేనేజర్ సారా మౌంట్ అన్నారు.ఇటుక బట్టీ కార్మికులకు వాగ్దానం చేసిన వేతనాలను అందకుండా క్రమం తప్పకుండా మోసం చేస్తున్నారని నియామకం చెల్లింపు వ్యవస్థలు దోపిడీ పద్ధతులకు కేంద్రంగా ఉన్నాయని నివేదిక వాదిస్తుంది.పని ప్రారంభించే ముందు కార్మికులకు రుణం ఇవ్వబడుతుంది, వెంటనే అప్పుల్లో కూరుకుపోతుంది. అప్పుడు వారు బట్టీలో చిక్కుకుంటారు, వేతనాలు చెల్లించకుండా సీజన్ మొత్తం పని చేయాల్సి వస్తుంది, వారు తమ అప్పు తీర్చారో లేదో తెలియదు. ఎటువంటి రికార్డులు ఉంచబడనందున, సీజన్ చివరిలో ఇటుక బట్టీ యజమాని తరచుగా తక్కువ చెల్లించాలని నిర్ణయించుకుంటాడు.ఇటుక బట్టీ అచ్చు వేసేవారికి రోజుకు లేదా నెలకు ఒక్కొక్కరికి చెల్లించే బదులు, సాధారణంగా కుటుంబంగా తయారు చేసిన ఇటుక ముక్కకు చెల్లిస్తారు. కుటుంబ పెద్ద అయిన పురుషుడికి మాత్రమే జీతం లభిస్తుంది. మహిళలకు అసలు జీతం లభించదు.తయారు చేసిన ఇటుక ముక్కకు చెల్లించే రేటు తరచుగా కనీస వేతనం కంటే తక్కువగా ఉంటుంది. సమయ ఆధారిత వ్యవస్థలో కనీస వేతనాలు చెల్లిస్తే కార్మికుడు సంపాదించే దానికంటే చాలా తక్కువ.ఈ చెల్లింపు విధానం బాల కార్మికులను కూడా ప్రోత్సహిస్తుంది: కనీసం కనీస వేతనాలు సంపాదించడానికి, కుటుంబాలు తమ పిల్లలను మరిన్ని ఇటుకలను తయారు చేయడంలో సహాయం చేయిస్తాయి.పని జీవన పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. దాదాపు 90% బట్టీలకు పంపు నీరు అందుబాటులో లేదు,ప్రదేశాలు దుమ్ము ఇతర రసాయనాలతో నిండి ఉన్నాయి. సగటున మొత్తం కుటుంబాలు 7.6 చదరపు మీటర్ల ఇరుకైన గదులలో నివసిస్తున్నాయి.ప్రభుత్వం చర్య తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందియాంటీ-స్లేవరీ ఇంటర్నేషనల్ ప్రకారం, వ్యవస్థాగత మార్పు అవసరం, సారా మౌంట్ ఇలా పేర్కొంది: "తరచుగా ఇటుక బట్టీ కార్మికులు ఒక సీజన్లో ఇటుక బట్టీలలో బంధిత శ్రమ పరిస్థితి నుండి బయటపడతారు, కానీ తరువాతి సీజన్లో మళ్ళీ ఇటుక బట్టీలలో పనిచేయడం తప్ప వారికి వేరే మార్గం ఉండదు.వారు ఇంతకు ముందు సీజన్లో సరైన జీతాలు సంపాదించలేదు, కాబట్టి వారు సులభంగా మళ్ళీ రుణం తీసుకోవలసి రావచ్చు, వారి పిల్లలు జీవనోపాధి కోసం పని చేయాల్సి రావచ్చు.ఈ బంధన,బాల కార్మికుల చక్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఇటుక బట్టీలలో వేతన చెల్లింపు వ్యవస్థను మార్చాలి.పరిశోధనలో యాంటీ-స్లేవరీ ఇంటర్నేషనల్ యొక్క భాగస్వామి సంస్థ అయిన వాలంటీర్స్ ఫర్ సోషల్ జస్టిస్ డైరెక్టర్ జై సింగ్, వ్యవస్థాగత మార్పు అవసరమని అంగీకరిస్తూ ఇలా అన్నారు: "భారత ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించబడతాయని సమయ ఆధారిత వేతనం చెల్లించబడుతుందని నిర్ధారించుకోవాలి. ఇది పేదరికం కుటుంబాల దుర్బలత్వాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది, కాబట్టి పిల్లలు పని చేయవలసిన అవసరం తక్కువగా ఉంటుంది. యజమానులకు కార్మికులపై ఉన్న నియంత్రణ తగ్గుతుంది."“స్త్రీలు కనిపించని కార్మికులు. సమయ ఆధారిత వ్యవస్థపై వారి పనికి వారికి వ్యక్తిగతంగా జీతం చెల్లించాలి.ఇటుక బట్టీలలో పనిచేసే పిల్లలకు మంచి భవిష్యత్తు కోసం అవకాశం కల్పించడానికి వారికి సరైన విద్య అందేలా చూడటం భారత ప్రభుత్వం యొక్క బాధ్యత - ఇది భారత చట్టం ప్రకారం పిల్లల హక్కులు"భారత చట్టం ప్రకారం బాండెడ్ లేబర్ చట్టవిరుద్ధమని ఇటీవలి నెలల్లో బాండెడ్ లేబర్ను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, అవి తగినంతగా ముందుకు సాగడం లేదని అవినీతిపరులైన లేదా తగినంత వనరులు లేని అధికారులు చట్టాన్ని తరచుగా అమలు చేయరని నివేదిక వాదిస్తుంది.ప్రభుత్వం ఆ బాధ్యతను తీసుకుని 21వ శతాబ్దంలో జరగకూడని ఈ దోపిడీని అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.బాండెడ్ లేబర్ చట్టం పునరావాస పథకాన్ని బలోపేతం చేయడంతో పాటు, కార్మిక చట్టాలలో కార్మికుల రక్షణలను బలోపేతం చేయాలి.ఈ నివేదికలో పేర్కొన్న పరిస్థితులు భారత రాజ్యాంగానికి అవమానకరం" అని యాంటీ-స్లేవరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఐడాన్ మెక్క్వేడ్ అన్నారు. రాజ్యాంగంలోని 23, 24 అధికరణాలు బలవంతపు శ్రమ,బాల కార్మికుల అక్రమ రవాణాను నిషేధించాయి, ఈ నివేదిక ఇటుక బట్టీ పరిశ్రమలో స్థానికంగా ఉన్న దుర్వినియోగాలను గుర్తించింది.

# అధికారులు క్షేత స్థాయిలో అందుబాటులో ఉండాలి.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాల పల్లి ఆగస్టు13( సమయం న్యూస్). :** జిల్లాకు వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్ష సూచన వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుధవారంఐడిఓసి కార్యాలయం నుండి ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వైద్య, విద్యుత్తు, వ్యవసాయ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 72 గంటల పాటు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్న సందర్భంగా ప్రజలు బయటికి రాకుండా ఇంటిపట్టునే ఉండేలా గ్రామాలు, మున్సిపాలిటీలో టాం టాం వేయించాలి ఆదేశించారు. ఏ సమయంలో క్లౌడ్ బరెస్ట్ అయ్యే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన 9030632608 కంట్రోల్ రూము నంబర్ కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. రానున్న 3 రోజులు వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాల సూచన మేరకు మంగళవారం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తప్పక పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు, సిబ్బంది వారి పరిధిలో గల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కాజ్ వే లపై ప్రజలు ప్రయాణం చేయకుండా నిలుపుదల చేయాలని భారీ కేడింగ్, ట్రాక్టర్లు అడ్డు పెట్టాలని పోలీస్, రెవెన్యూ, పంచాయతి, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.అన్ని సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు పట్ల జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. పొంగి పొర్లే వాగులు, చెరువులు, రిజర్వాయర్లు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చేయాలని సూచించారు. వర్షాల వల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు ప్రబల కుండ వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసవ సమయం దగ్గర ఉన్న గర్భిణి లను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రిలో చేర్పించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.ప్రతి శాఖ అధికారులు వారి వారి సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసి అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. టమున్సిపల్, రెవెన్యూ డివిజన్ పరిధిలోని కాటారం సబ్ కలెక్టర్, ఆర్డిఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేస... ప్రజలకు కంట్రోల్ నెంబర్లు ఏర్పాటు చేయాలని వివరించారు. భారీ వర్షాలు వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూములకు సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, యంత్రాంగం సలహాలు, సూచినలు పాటించి యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అకస్మాత్తుగా వర్షం వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 25మంది ఎన్ డిఆర్ ఎఫ్ సిబ్బంది సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వచ్చిన ఎదుర్కొడానికి యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇరిగేషన్, విద్యుత్తు, పంచాయతీరాజ్, వైద్య, మత్స్య శాఖ, అధికారులతో పాటు అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీఓలు, డివిజన్ అధికారు లు పాల్గొన్నారు.

# ముస్లింల ఐక్యత వారి సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ఐ యు ఎం ఎల్ జిల్లా అధ్యక్షుడు బాజీ బాబా**

**( సమయం ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడి )**



**ఖమ్మం, ఆగస్టు 13 : ( సమయం న్యూస్ ) :** ప్రతి జాతీయ ప్రాంతీయ పార్టీలకు ఇప్పటికీ ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించబడుతున్న ముస్లిం మైనార్టీ వర్గం ఐక్యత , వారి హక్కుల పరిష్కారమే ధ్యేయం గా తాను తన పార్టీ ( ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ) యు ఎం ఎల్మ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా తెలిపారు. దేశంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో , ఖమ్మం జిల్లా లోణనీయ సంఖ్యలో ముస్లిం మైనార్టీలు ఉన్నప్పటికీ రాజకీయ సామాజిక ఆర్థిక ఉపాధి రంగాలలో ప్రాతినిధ్యంమాత్రం . ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో వివిధ పార్టీలలో , వివిధ సంఘాలలో విడివిడిగా ఉన్న ముస్లిం మైనార్టీలను ఐక్యత పరచడం మాత్రమే కాకుండా వారి హక్కుల పరిష్కారం కోసం చేపట్టవలసిన విషయంలో అవగాహనపరిచే కార్యాచరణ ప్రణాళికబద్ధంగా చేపట్టే ఆలోచన చేస్తున్న అన్నారు. గతంలో బిఆర్ఎస్ పాలన ప్రస్తుత కాంగ్రెస్ పాలన వలన ముస్లిం మైనార్టీలకు ఓరుగబట్టింది , బెడుతుంది ఏమీ లేదన్నారు. ఈ విషయంలో ముస్లిం మైనార్టీలను చైతన్య పర్చాల్సిన అవసరం ఉందన్నారు. తమ పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉందని , తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తాము పోటీ చేస్తామన్నారు. పొత్తులు కుదరకపోయినా తాము బరిలో ఉంటామన్నారు. ప్రతి పార్టీ ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని లబ్ధి పొందుతుందని , వారి జనాభా దామాషాను బట్టి ప్రాతినిధ్యం కల్పించే విషయంలో నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నాయని విమర్శించారు. మతతత్వ పార్టీ బిజెపి ముస్లిం మైనార్టీలపై చేస్తున్న దాడులను తిప్పి కొట్టడమే కాకుండా ముస్లిం మైనార్టీల రాజకీయ ఆర్థిక సామాజిక ఉపాధి రంగాలలో తగిన సాధికారత కల్పించే లక్ష్యంగా తమ పార్టీ పనిచేస్తుందని ఇంటర్వ్యూను ముగించారు.

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ..

# రాఖీ పౌర్ణమికి మహిళల రికార్డు ప్రయాణాలు

- ఆరు రోజుల్లో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు.
- ఆర్టీసీ బస్సుల్లో 3.68 కోట్ల మంది రాకపోకలు..



**శేరిలింగంపల్లి ఆగస్టు 13 సమయం న్యూస్.:** రాఖీ పౌర్ణమి సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయి. రాఖీ పండుగ నాడు ఈ నెల 9న 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేయగా.. ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయి. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ తిప్పింది. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకైనా రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో సోదర, సోదరీమణుల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగించుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి

రాఖీ పౌర్ణమి ఆపరేషన్స్- ప్రయాణికుల వివరాలు

(లక్షల్లో)

| తేది | మహాలక్ష్మి ఉచిత ప్రయాణాలు | మొత్తం ప్రయాణికుల సంఖ్య |
|---|---|---|
| 07.08.2025 | 41.41 | 58.81 |
| 08.08.2025 | 39.15 | 57.53 |
| 09.08.2025(రాఖీ) | 45.62 | 66.40 |
| 10.08.2025 | 37.64 | 56.76 |
| 11.08.2025 | 45.94 | 68.45 |
| 12.08.2025 | 41.63 | 60.30 |
| మొత్తం | 251.39 | 368.25 |

కృతజ్ఞతలు తెలియజేశారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారని వారి సేవలను కొనియాడారు. విపరీతమైన రద్దీలోనూ మహాలక్ష్మి–మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారని ప్రశంసించారు.ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్ల రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పడానికి ఈ రాఖీ పండుగ రికార్డులే నిదర్శనమన్నారు. టీజీఎస్ఆర్టీసీకి సహకరిస్తూ ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు

# గొల్ల బుద్దారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

## - భూపాలపల్లి శాసనసభ్యులు గండ్రసత్యనారాయణ రావు,





**భూపాల పల్లి ఆగస్టు13( సమయం న్యూస్).:** బుధవారం చికెన్ పల్లి గ్రామంలో నీటి మునిగిన ఇళ్లను, గొల్ల బుద్దారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం. కురిసిన వర్షాలకు చికెన్ పల్లి గ్రామంలో ఇళ్ళులోకి నీరు చేరిన కుటుంబాల సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కేటగిరి క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని తెలిపారు. రహదారిపై వరద నీరు చేరకుండా కల్వర్ట్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. పంట కాలువలు పిచ్చి మొక్కలతో ఇరుకుగుగా మారడం వల్ల నీరు వెళ్ళడానికి ఆటంకం కలుగుతుందని కాలువలు పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం పాఠశాల పరిశీలించిన శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాఠశాలలో నీళ్లు నిలిచిన ప్రాంతాన్ని, ప్రహరిని, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో వర్షపు నీరు చేరకుండా తీసుకోవాల్సిన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న వంట శాల నిర్మాణం పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సౌకర్యాలు కల్పనపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంటమనిషి మా పట్ల దురుసుగా వ్యవహరిస్తుందని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించట్లేదని తెలుపగా తక్షణమే వంట మనుషులను తొలగించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడటం పట్ల అభినందించారు. 400 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్య నభ్యసించడం, గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డిని, ఇతర ఉపాధ్యాయులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, డీఈఓ రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

- క్షేత్రస్థాయిలో క్యాంపులను నిర్వహించాలిలి
- వైద్యులు అందుబాటులో ఉండాలి
- తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు
- అధికారి ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వాసం వెంకటేశ్వర్లు.



హన్మకొండ ఆగస్టు13( సమయం న్యూస్).:తెలంగాణా ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) లితెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్.గారు ఈ రోజు పరకాల ఏరియాఆసుపత్రిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిద్దాపూర్ ,వంగ పహాడ్ గ్రామాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఏ అప్పయ్య గారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి , పరకాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏరియా ఆసుపత్రిలో, జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను గురించి, పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఏరియా ఆసుపత్రిలోని ఫీవర్ వార్డు ఎన్సిడీ క్లినిక్, ఫార్మసి విభాగం తనిఖీ చేశారు. అనంతరం సిద్దాపూర్ పిహెచ్సి మరియు పిఎచ్సీ పరిధిలోని వంగపహాడ్ గ్రామాన్ని సందర్శించి డెంగ్యూ కేసు నమోదైన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ,నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నైట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని , డ్రై డే పాటించాలని అధికారులకు సూచించారు వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయము గా ఉండాలన్నారు. ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన ,పరిసరాల పరిశుభ్రత పైనఅవగాహన కల్పించి డెంగీ, మలేరియా బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండాలని... మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. స్కూల్లలో,సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని.,దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు సీజనల్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో నీరు నిల్వ ప్రాంతాలలో, కాళీ ప్లాట్లలో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు.డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య గారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలతో స్పెషల్ ఆఫీసర్స్ తో పర్యవేక్షణచేపిస్తున్నారని,మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు జిల్లా కలెక్టర్ గారు ఆదేశాలు జారీ చేశారని, ఆకస్మిక సందర్శనలు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.ఏ. అప్పయ్య, డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, అడిషనల్ డిఎంహెచ్వో మరియు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి మదన్మోహన్రావు డాక్టర్ శ్రీ పాల్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సాగు కి సరిపడా యూరియా నిలవలు

### జిల్లా లో సాగు చేసే రైతులకే అమ్మకం జరగాలి

### అవసరాన్ని బట్టే కొనుక్కోవాలి ... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం ఆగస్టు13( సమయం న్యూస్) :** జిల్లా లో సరిపడా యూరియా నిలవలు ఉన్నాయని... అవి సద్వినియోగం అయ్యేలా పర్యవేక్షణ జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతీ ఒక్క వ్యవసాయ అధికారులతో అలాగే పి ఏ సి ఎస్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా యూరియా అమ్మకాల మీద కలెక్టర్ దిశా నిర్దేశం చేసారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మన జిల్లా లో అన్ని ఏజెన్సీ లలో కలిపి 1788 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని.. వాటిని మన జిల్లా లో సాగు చేసుకునే రైతులకే అమ్మకం జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు ప్రతీ ఫర్టిలైజర్ షాప్, PACS షాప్ ముందు యూరియా నిల్వలను తెలిపే బోర్డు తప్పకుండ ఏర్పాటు చేయాలన్నారు ప్రతీ ఒక్క యూరియా బస్తా అమ్మకానికి సంబందించిన రైతు పూర్తి సమాచారం నమోదు అయ్యేలా చూడాలన్నారు పాస్ బుక్ ను తప్పకుండ పరిశీలించాలని... అందులో ఉన్న సాగు భూమి కి తగ్గట్టు గానే యూరియా ను ఆ రైతు కు ఇవ్వాలని... ఒక బస్తా కూడా ఎక్కువ ఇవ్వకుండా వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయి లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు సాగు కు సరిపడా యూరియా నిల్వలు ఉన్నప్పుడు...ఎక్కడైనా కొరత సమస్య ఎదురైతే సంబంధిత అధికారుల మీద చర్యలు తప్పవన్నారుయూరియా ఫార్టిలైజర్ షాప్ లోనే కాక PACS లో అలాగే ఆగ్రో షాప్, ODCMS , హక షాప్ లోనో, FPO లో కూడా యూరియా అందుబాటులో ఉంటుందని.. రైతులు అక్కడ కూడా కొనుగోలు చేసుకోవచ్చన్నారు

# మానవ శరీర దానం ట్రస్టు ద్వారా సేవలు ఫౌండర్ కొచ్చర్ల కమల రాణి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 13 : ( సమయం న్యూస్ ) :** మనిషి చనిపోతే ఆ వ్యక్తి అవ–యవాలను దానం చేయడం వల్ల తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారికి అట్టి అవయవాలను అమర్చితే పునర్జీవనం కల్పించినట్లు అవుతుందని దీనిని గమనించి మానవ శరీర దానం ట్రస్ట్ ద్వారా సేవలందించేందుకు ముందుకు పోవడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఝాన్సీ రాణి శరీర అవయవ దానం కమిటీ ట్రస్ట్ ఫౌండర్, అధ్యక్షులు కొచ్చెర్ల కమల రాణి తెలిపారు. బుధవారం నూతనంగా ట్రస్ట్ కమిటీ ఏర్పడిన సందర్భంగా కొచ్చర్ల కమలా రాణి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి పునర్జీవం కల్పించేందుకు మానవ శరీర దానం ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని ఇందులో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రాక్టికల్స్ కొరకు కూడా పూర్తిస్థాయిలో మానవ శరీర దానం సేవలు కూడా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొచ్చర్ల కమల రాణి, ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు సలహాదారులు గంజి రాజలింగం, ఉపాధ్యక్షులు మెదిమి లక్ష్మి, సహాయ కార్యదర్శి వినయ్, ఉపాధ్యక్షులు శంకర్, సహాయ కార్యదర్శి విజయ లక్ష్మి తో మరికొందరు పాటు కమిటీ సభ్యులుగా ఏర్పాటు కావడం జరిగింది. ఇతర వివరా లకు7702 337978 నెంబర్ ను సంప్రదించాలని కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# మాదక ద్రవ్యాల పై అవగాహన



**వెల్దుర్తి ఆగస్టు 13, (సమయం న్యూస్ ):** ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణ చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేడు యువత అంతా మాదక ద్రవ్యాల వాడకం ఎక్కువగా చేస్తుందని, దానిద్వారా వారి భవిష్యత్తును వారే నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలు, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ వాడకం వల్ల చాలామంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఆరోగ్యంగా ఉండడానికి డ్రగ్స్ రహిత సమాజం ఉండాలని, విద్యార్థులు చిన్నప్పటి నుండి మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వాములు కావాలని, ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా అమ్మకం కొనుగోలు లేకుండా చూడాలని, ఎవరైనా అక్రమ డ్రగ్స్అమ్మినట్లయితే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ క్రికెటర్‌కు ఈడీ సమన్లు

## ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ స్కామ్‌లో ఆరోపణలు



టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనాకు షాక్ తగిలింది. బెట్టింగ్ ప్రమోషన్లకు సంబంధించి ఈడీ నుంచి అతనికి సమన్లు అందాయి. బుధవారం ఆఫీస్ కు హాజరు కావాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది నుంచి వేల కోట్ల రూపాయలను దోచుకుని, మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా ఈ బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై ఆరోపణలు ఉన్నాయి. నిజానికి భారత ప్రభుత్వం ఈ బెట్టింగ్ యాప్ లను ఎప్పటి నుంచో నిషేధించింది. అయితే పలు మార్గాల ద్వారా ఈ యాప్ లు వినియోగ దారులకు అందుబాటులో ఉన్నాయి. ఇక ఈ బెట్టింగ్ యాప్ లకు ప్రమోషన్ కల్పించిన విషయమై ఇప్పటికే రానా దగ్గుబాటికి తాజాగా ప్రశ్నించారు. అంతకుముందు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవర కొండ, లక్ష్మీ మంచు తదితరులకు సమన్లు పంపినట్లు తెలుస్తోంది. సరోగేట్ యాడ్ల ద్వారా ఈ బెట్టింగ్ యాప్ లను ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ దందా దేశవ్యాప్తంగా వేళ్లునూకోవడం పలువురిని విస్మయానికి గురి చేస్తోంది. ఈ ఏడాది తొలి మూడు నెలలలోనే ఆన్ లైన్ బెట్టింగ్ వెబ్ సైట్లలో 1.6 బిలియన్ విసిట్లు నమోదు కావడం విశేషం. ఇండియాలో ఆన్ లైన్ బెట్టింగ్ మార్కెట్ విలువ వంద మిలియన్ డాలర్లకు పైబడి ఉంటుందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. ఇక ప్రతి ఏటా పన్నుల ఎగవేసి, 27వేల కోట్లకుపైగా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లు పేర్కొంటున్నారు. బెట్టింగ్ యాప్ దందాపై మంగళవారం దేశంలోని 15 చోట్ల ఏకకాలంలో దాడులు జరిగాయి. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, జైపూర్, మధురై, సూరత్ తదితర ప్రదేశాల్లో ఈ దాడులు జరిగాయి. పరి మ్యాచ్ అనే బెట్టింగ్ యాప్ దందాకు సంబంధించి ఈ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. ప్రివేన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈ విచారణ చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ బెట్టింగ్ దందాలో కోట్లాది మంది భారతీయులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పరోక్షంగా 22 కోట్ల మందికిపైగా ఈ బెట్టింగ్ రాకెట్ ప్రభావానికి గురయ్యారని, 11 కోట్ల మంది రెగ్యులర్ గా బెట్టింగ్ యాప్ లో విసిట్స్ చేస్తున్నట్లు పలు విధాలుగా సేకరించిన సర్వేల్లో నమోదైనట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ, బెట్టింగ్ దందా వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ప్రజలకు చైతన్య పరిచేందుకు సోషల్ మీడియాలో వివిధ రకాల క్యాంపెయిన్ల కూడా నడుస్తున్నాయి. ఇక బెట్టింగ్ దందా ద్వారా సంపాదించిన సొమ్మును హవాలా మార్గంలో విదేశాలకు వెళుతున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల వివిధ అకౌంట్లకు తరలించి, నగదు రూపంలో ఉప సంహరణ జరుగుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ సత్తా

### టాప్ 2లోకి రోహిత్ శర్మ




టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఒక స్థానం మెరుగుపర్చుకొని రెండో ప్లేస్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం హిట్‌మ్యాన్ 756 రేటింగ్స్‌తో రెండో స్థానంలో కొనసాగడం విశేషం. యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 784 రేటింగ్ పాయింట్స్‌తో గిల్ టాప్‌లో ఉండగా, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 736 రేటింగ్స్‌తో నాలుగో ప్లేస్‌లో ఉన్నాడు. ఇలా టాప్ 2 ర్యాంకులు మనోళ్లవే కాగా, టాప్ 5లో ముగ్గురు టీమ్ఇండియా బ్యాటర్లు ఉండడం విశేషం.అయి-ంతే 2025 ఐపీఎల్ తర్వాత రోహిత్ ఇప్పటిదాకా బరిలోకి దిగలేదు. రోహిత్ ఆఖరి మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడాడు. అప్పట్నుంచి మళ్లీ టీమ్ఇండియా వన్డేలు ఆడలేదు. అయినప్పటికీ హిట్ మ్యాన్ ఒక స్థానం మెరుగుపర్చుకోవడం విశేషం. ఇప్పటిదాకా ఆ స్థానంలో ఉన్న పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ రీసెంట్‌గా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఫెయిల్ అయ్యాడు. మూడు మ్యాచ్‌ల్లో కేవలం 56 పరుగులే చేశాడు. దీంతో బాబర్ 751 రేటింగ్స్‌తో మూడో స్థానానికి పడిపోయాడు.

## కామన్వెల్త్ క్రీడలకు భారత ఒలింపిక్ సంఘం ఆమోదం

ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతకుముందే కామన్‌వెల్త్ క్రీడల సమర్థ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.

## పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దు

### మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్



ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ అన్నాడు. సరిహద్దుల్లో సైన్యం పోరాడుతున్న సమయంలో పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడటం సమంజసం కాదన్నాడు. దేశం కంటే ఏదీ ముఖ్యం కాదని అభిప్రాయపడ్డాడు. ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆసియాకప్ 2025 వేదికగా జరిగే భారత్-పాక్ మ్యాచ్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో పాకిస్థాన్‌తో మ్యాచ్‌లను యువరాజ్ సింగ్ సారథ్యంలో భారత లెజెండ్స్ బహిష్కరించింది. సెమీఫైనల్ చేరిన తర్వాత కూడా పాక్‌తో ఆడలేక టోర్నీ నుంచి వైదొలిగింది. దాంతో ఆసియాకప్ 2025పై అందరి దృష్టి నెలకొంది. సెప్టెంబర్ 9 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుండగా.. భారత్, పాక్ జట్లు సెప్టెంబర్ 14న తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఇరు జట్లు మొత్తం మూడుసార్లు తలపడే అవకాశం ఉంది. పాక్‌తో ఆడే విషయంపై బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. తాజాగా ఈ వ్యవహారంపై మాట్లాడిన హర్భజన్ సింగ్.. పాకిస్థాన్‌తో ఆడవద్దని బీసీసీఐకి సూచించాడు. ఒక్క మ్యాచ్ ఆడకపోతే పోయేదేం లేదన్నాడు.'ఏది ముఖ్యమో.. ఏది కాదో తెలుసుకోవాల్సిన అవసరం బీసీసీఐకి ఉంది. నా వరకైతే.. సరిహద్దుల్లో పోరాడే సైనికులే ముఖ్యం. వారి త్యాగాల వల్ల దేశంలో మనమంతా హాయిగా ఉండగలుగుతున్నాం. సైనికుల త్యాగాలతో పోల్చితే పాక్‌తో మ్యాచ్ అనేది చాలా చిన్న విషయం. భారత ప్రభుత్వ వైఖరి కూడా అలానే ఉంది. బార్డర్‌లో సైన్యం పోరాడుతున్న వేళ పాక్‌తో క్రికెట్ ఆడటం సమంజసం కాదు. పెద్ద పెద్ద సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. వాటితో పోలిస్తే క్రికెట్ చాలా చిన్న విషయం. ఎప్పుడైనా సరే దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. ఏ ఆటగాడు, యాక్టర్‌కు అయినా గుర్తింపు రావడానికి ఈ దేశం ప్రధాన కారణం. ఇతర వృత్తిలో ఉన్నా దేశం కంటే ఎవరూ గొప్ప కాదు. దేశానికి ఇచ్చే ప్రాధాన్యతతో పోల్చినప్పుడు.. ఒక్క క్రికెట్ మ్యాచ్ ఆడకపోతే ఏమీ కాదు. బోర్డర్‌లో మన సైనికులు నిరంతరం కాపు కాస్తూ.. శత్రు దేశంతో పోరాడుతున్నారు. వారు ఎప్పుడు ఇంటికి వస్తారా? అని వారి కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్న క్రమంలో మనం ఆ దేశంతో క్రికెట్ ఆడాలా?'అని హర్భజన్ సింగ్ ప్రశ్నించాడు.

## మూడు ఫార్మాట్లకు శుభ్‌మన్‌ను కెప్టెన్ చేయండి

### మాజీ సెలెక్టర్ దేవాంగ్ గాంధీ




భారత క్రికెట్ జట్టు కెప్టెన్సీ వ్యవహారంపై ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్ద చర్చ జరుగుతోంది. టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత రోహిత్ శర్మ టీ20ల నుంచి తప్పుకోవడంతో, బీసీసీఐ స్ప్లిట్ కెప్టెన్సీ (వేర్వేరు కెప్టెన్లు) విధానాన్ని అధికారికంగా అమల్లోకి తెచ్చింది. ప్రస్తుతం టీ20లకు సూర్యకుమార్ యాదవ్, వన్డేలకు రోహిత్ శర్మ, టెస్టులకు యువ సంచలనం శుభ్‌మన్ గిల్‌లు సారథ్యం వహిస్తున్నారు. ఈ ముగ్గురు కెప్టెన్ల విధానంపై మాజీ సెలెక్టర్ దేవాంగ్ గాంధీ ఆసక్తికరమైన, సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత క్రికెట్‌కు దీర్ఘకాలంలో స్ప్లిట్ కెప్టెన్సీ విధానం సరిపోదని దేవాంగ్ గాంధీ అభిప్రాయపడ్డారు.ఆల్-ఫార్మాట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేయాలని ఆయన బలంగా వాదిస్తున్నారు. "స్ప్లిట్ కెప్టెన్సీ ఇతర దేశాల్లో పనిచేయవచ్చు, కానీ ఇండియాలో మాత్రం సాధ్యం కాదు. ఎందుకంటే మన జట్టుకు ఆలోచనా విధానంలో స్థిరత్వం అవసరం. అన్ని ఫార్మాట్లలో అద్భుతంగా రాణిస్తున్న ఒక ఆటగాడు ఒక ఫార్మాట్‌కు కెప్టెన్‌గా ఉన్నప్పుడు, మిగిలిన ఫార్మాట్లకు కూడా అతనే నాయకత్వం వహించాలి" అని దేవాంగ్ గాంధీ అన్నారు.గిల్‌ను ఆల్-ఫార్మాట్ కెప్టెన్‌గా నియమించాలనే తన అభిప్రాయానికి దేవాంగ్ కొన్ని బలమైన కారణాలు చెప్పారు.2017లో విరాట్ కోహ్లీకి ఎలాంటి మద్దతు ఉండేదో, ఇప్పుడు గిల్‌కు కూడా అలాంటి సపోర్టు ఉందన్నారు.కోహ్లీ ఎలాగైతే ధోనీ సారథ్యంలో ఎదిగాడో, గిల్ కూడా కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజాల మధ్య కెప్టెన్సీకి మెరుగులు దిద్దుకున్నాడని వెల్లడించారు.గిల్ అన్ని విభాగాల్లోనూ రాణించాడని గాంధీ ప్రశంసించారు.టెస్ట్ కెప్టెన్‌గా గిల్‌ను నియమించడం ద్వారా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ముందుచూపుతో వ్యవహరించారని గాంధీ పేర్కొన్నారు. అయితే, 2026 టీ20 ప్రపంచకప్ తర్వాత సూర్యకుమార్ యాదవ్‌కు బదులుగా ఎవరు కెప్టెన్సీ తీసుకుంటారనే దానిపై బీసీసీఐ స్పష్టమైన సంకేతాలు ఇవ్వాలని గాంధీ సూచించారు.గిల్ అరంగేట్రం చేసినప్పటి నుంచి వన్డేల్లో అతని సగటు 59.04. ఇటీవల ఇంగ్లాండ్‌లో జరిగిన 5 టెస్టుల సిరీస్‌లో కెప్టెన్‌గా గొప్ప ఒత్తిడిని అధిగమించి సత్తా చాటాడు.అంతేకాకుండా, ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ సారథిగా తన నాయకత్వ లక్షణాలను నిరూపించుకున్నాడు. 2000వ దశకం ప్రారంభం నుంచి భారత్ గెలిచిన ఐసీసీ ట్రోఫీలు అన్నీ కూడా ఆల్-ఫార్మాట్ కెప్టెన్ల హయాంలోనే వచ్చాయని గాంధీ గుర్తు చేశారు.గిల్ అన్ని ఫార్మాట్లలో సత్తా చాటాడు. ఈ కారణాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే, శుభ్‌మన్ గిల్‌ను భారత్‌కు భవిష్యత్ ఆల్-ఫార్మాట్ కెప్టెన్‌గా తీర్చిదిద్దడమే సరైన నిర్ణయం అని దేవాంగ్ గాంధీ స్పష్టం చేశారు.

## పాకిస్థాన్‌ను చిత్తు చేసిన విండీస్

### 2-1తో మూడు వన్డేల సిరీస్ విండీస్ వశం






వెస్టిండీస్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో వన్డేలో 202 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు నిర్ణీత 50 ఓవర్లకు 294/6 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది. 29.2 ఓవర్లలో 92 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో విండీస్ 2-1తో మూడు వన్డేల సిరీస్?ను దక్కించుకుంది.సొంతగడ్డపై జరిగిన ఈ సిరీస్‌లో విండీస్ సత్తా చాటింది. సిరీస్?లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడినప్పటికీ, తర్వాత రెండు వన్డేల్లో పుంజుకొని అద్భుత విజయాలు నమోదు చేసింది. దీంతో 34 ఏళ్ల తర్వాత తొలిసారి పాకిస్థాన్?పై వెస్టిండీస్ వన్డే సిరీస్ నెగ్గింది. దీంతో విండీస్ ఫ్యాన్స్? ఆనందంలో మునిగిపోయారు. కాగా, వెస్టిండీస్ చివరిసారిగా 1991లో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్‌ను ఓడించింది.కాగా, ఈ మ్యాచ్?లో వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో 120 పరుగులు చేశాడు. ఎడాపెడా బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో వెస్టిండీస్ మంచి స్కోర్ 294-6 చేసింది. అనంతరం 295 పరుగుల ఛేదనలో దిగిన పాకిస్థాన్‌ను విండీస్ బౌలర్లు ఆటాడేసుకున్నారు. ఏకంగా ఐదుగురు బౌలర్లు డకౌట్ అయ్యారు. ఇందులో కెప్టెన్ రిజ్వాన్ (0) సున్నాకే ఔట్ అవ్వగా, బాబర్ ఆజమ్ (9) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్‌లో పాక్ 92 పరుగులకే ఆలౌట్ అవ్వడంపై సోషల్ మీడియాలో ఆజట్టుపై ట్రోల్స్ వస్తున్నాయి. వెస్టిండీస్ జట్టులో హోప్ ఒక్కడే 120 రన్స్ చేయగా, పాక్ జట్టు మొత్తం కలిసి 92 పరుగులే చేసిందని పాక్‌ను నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఈ లెక్కన హోప్ ఒక్కడే పాక్‌పై 28 రన్స్‌తో నెగ్గాడంటూ కామెంట్లు చేస్తున్నారు.విండీస్ బౌలర్ జెయిడెన్ సీల్స్ ఈ మ్యాచ్‌లో ఆదరగొట్టాడు. ఈ ఒక్కడే 6 వికెట్లు నేలకూల్చి పాక్ పతనాన్ని శాసించాడు. టాప్ 4 వికెట్లు సీల్స్‌కే పడ్డాయి. ఓపెనర్లు సైమ్ ఆయూబ్ (0), అబ్దుల్లా (0) ఇద్దర్నీ సీల్స్ డకౌట్‌గా పెవిలియన్ పంపాడు. ఆనంతరం రిజ్వాన్, బాబర్ ను కూడా ఔట్ చేసి విండీస్‌కు బ్రేక్ ఇచ్చాడు. చివర్లో నసీమ్ షా, హసన్ అలీ వికెట్లు కూడా కూల్చాడు. ఇలా సీమ్స్ ఆరు వికెట్లతో సత్తా చాటగా, గుడాకెశ్ 2, రోస్టన్ చేజ్ 1 వికెట్ దక్కించున్నారు.పాక్ జట్టులోని ఇద్దరు అనుభవజ్ఞులైన బ్యాటర్లు బాబర్ ఆజామ్, మహ్మద్ రిజ్వాన్ ఫెయిల్ అయ్యారు. రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ 23 బంతుల్లో 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీంతో ఈ ఇద్దరిపై సోషల్ మీడియాలో ట్రోల్స్ ఎక్కువయ్యాయి. మూడో వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 294 పరుగులు చేసింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో వెస్టిండీస్ ఇంత పెద్ద స్కోరును చేరుకోవడంలో కెప్టెన్ షాయ్ హోప్ కీలక పాత్ర పోషించాడు. అతను బ్యాటింగ్‌తో తన జట్టును ముందుండి నడిపించాడు. షాయ్ హోప్ సెంచరీ చేశాడు. ఇది వన్డే క్రికెట్‌లో అతనికి 18వది, పాకిస్తాన్‌పై అతని రెండవ సెంచరీ. షాయ్ హోప్ కేవలం 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో అజేయంగా 120 పరుగులు చేశాడు. కెప్టెన్ హోప్ విధ్వంసక బ్యాటింగ్ కారణంగా, మొదటి 42 ఓవర్లలో 6 వికెట్లకు 185 పరుగులు చేసిన వెస్టిండీస్ జట్టు చివరి 8 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 109 పరుగులు జోడించింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు 295 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. నేటి క్రికెట్ యుగంలో ఈ లక్ష్యం అసాధ్యం కాదు. కానీ, వెస్టిండీస్‌పై దానిని ఛేదించడంలో పాకిస్తాన్ చాలా కష్టపడింది, మొత్తం జట్టు కలిసి 100 పరుగులు కూడా చేయలేకపోయింది, ఆ లక్ష్యాన్ని చేరుకోవడం గురించి చెప్పనక్కర్లేదు. మూడవ వన్డేలో, పాకిస్తాన్ జట్టు 92 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లో 202 పరుగుల తేడాతో గెలిచింది. ఇది పరుగుల పరంగా పాకిస్తాన్‌పై అతిపెద్ద ఓటమిగా నిలిచింది. ఈ సందర్భంలో, 2015లో క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన వన్డేలో 150 పరుగుల తేడాతో ఓడిపోయిన రికార్డును అది బద్దలు కొట్టింది.వన్డే క్రికెట్‌లో వెస్టిండీస్ 200ం పరుగులు సాధించి విజయం నమోదు చేయడం ఇది నాల్గవసారి. కెప్టెన్ షాయ్ హోప్ బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను దెబ్బతీయడంలో కీలక పాత్ర పోషించగా, జేడెన్ సీల్స్ బంతితో విధ్వంసం సృష్టించాడు. అతను ఒంటి చేత్తో పాకిస్తాన్ జట్టులో సగం మందిని పెవిలియన్ చేరాడు. అతను 7.2 ఓవర్లలో 18 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. పాకిస్తాన్‌తో జరిగిన మూడో వన్డేను వెస్టిండీస్ గెలవడమే కాకుండా, సిరీస్‌ను కూడా గెలుచుకుంది. ఈ విధంగా, వెస్టిండీస్‌పై వన్డే సిరీస్‌ను కోల్పోకుండా 34 ఏళ్లుగా పాకిస్తాన్ నెలకొల్పిన రికార్డును మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్సీలో బద్దలు కొట్టింది. 1991 తర్వాత పాకిస్తాన్‌పై వెస్టిండీస్ తన తొలి వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ శతాబ్దంలో అంటే 2000 తర్వాత ఏ ఫార్మాట్‌లోనైనా పాకిస్తాన్‌పై వెస్టిండీస్ సాధించిన తొలి సిరీస్ విజయం కూడా ఇదే కావడం గమనార్హం.

# పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబై సంస్థ కేసు

## రాజాసాబ్ విడుదలపై ప్రభావం



టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు నమోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టెన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడియా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడియా. అయితే వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడియా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్ లో ఫినిష్ చేయలేక పోయారు. ఇప్పటికే రాజాసాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు- తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్-థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణాల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగిస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.

# కూలీ, వార్-2లకు పోటీగా ధూమకేతు

## బెంబేలెత్తిస్తున్న బెంగాల్ మూవీ

ఆగస్టు 14న గురువారం కూలీ, వార్2 మూవీలు పెద్ద ఎత్తున రిలీజ్ కాబోతున్నాయి. వీటిపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మకూలీలో సీనియర్ యాక్టర్లు వార్2లో యంగ్ అండ్ డైనమిక్ హీరోలు మీ సినిమానా మా సినిమానా అన్నట్లుగా పోటీ- పడుతున్నారు. ఎవ్వరూ ఎక్కడా తగ్గట్లేదు. ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించేందుకు చేస్తున్న ప్రమోషన్స్ పీక్స్‌కి చేరాయి. ఈ దశలో మరో మూవీ రిలీజ్ అయ్యేందుకు సాహసం చేస్తుందా. కానీ మేం చేస్తాం అంటోంది ఓ బెంగాలీ ఫిల్మ్. వార్2, కూలీ చిత్రాలతో పోటీ పడుతూ 'ధూమకేతు' అనే బెంగాలీ ఫిల్మ్ పశ్చిమ బెంగాల్లో ఆగస్టు 14నే రిలీజ్ అవుతోంది. వార్2, కూలీకి ఈ సినిమాకు ఏంటీ- పొంతన అని తక్కువగా తీసిపారేయొద్దు. ఉత్తరాదిలో వార్2. సౌత్‌లో కూలీ సినిమాలకు ఫుల్ అటెన్షన్ క్రియేట్ అవుతుంది. కానీ బెంగాల్‌లో మాత్రం ధూమకేతుకు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఎంతలా అంటే ప్రీ బుకింగ్స్ సేల్స్‌లో ఈ లోకల్ సినిమాను వార్2 కూడా బీట్ చేయలేనంతలా. ధూమకేతు ఇప్పటి వరకు 21 వేల టికెట్లు- అమ్ముడవగా, వార్2కి కేవలం 6 వేల టికెట్లు- మాత్రమే తెగాయన్నది మార్కెట్ వర్గాల టాక్. ఇక కూలీని పెద్దగా పట్టించుకోవడం లేదు బెంగాల్ ఆడియన్స్. ఈరేంజ్ బిజినెస్ ఇప్పటి వరకు ఏ బెంగాలీ సినిమాకి జరగలేదని అంటున్నాయి అక్కడి మార్కెట్ వర్గాలు. అంతేకాదు బెంగాల్ వ్యాప్తంగా తొలి రోజే 400 ప్లస్ షోలు పడనున్నాయట. రన్నింగ్‌లో ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందట. ఇంతలా హైప్ క్రియేట్ చేస్తున్న ధూమకేతు .. ఈ మధ్యలో తెరకెక్కిన ఫిల్మ్ కూడా కాదు.. ఎప్పుడో పదేళ్ల క్రితం మొదలు పెట్టి.. 8 ఏళ్ల క్రితం పూర్తైన సినిమా. పలుమార్లు రిలీజ్ వాయిదా పడుతూ ఎట్టకేలకు ఇప్పటికీ మోక్షం దక్కించుకుంది. బెంగాల్ సూపర్ స్టార్ దేవ్, శుభశ్రీ గంగూలీ సిక్త్ -టైమ్ జోడీ కడుతుండటంతో బెంగాల్ వ్యాప్తంగా విపరీతమైన హైప్ క్రియేట్ అయింది. ఈ ఇద్దరు గతంలో జూనియర్ ఎన్టీఆర్, సమంత, కాజల్ నటించిన బృందావనం బెంగాల్ రీమేక్ వర్షన్ ఖోకా420 వర్షన్‌లో కలిసి నటించారు. ఈ సినిమా బెంగాల్‌లో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. దీంతో ఈ జంటకు హిట్ పెయిర్‌గా క్రేజ్ వచ్చింది. ఈ హిట్‌పెయిర్ ఇప్పుడు ధూమకేతుతో మరోసారి జంటగా రాబోతున్నారు. ఆగస్టు14న రిలీజ్ అవుతోన్న ధూమకేతు ఒకవేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే బెంగాల్‌లో వార్2 కలెక్షన్లకు గండిపడినట్లే అవుతుంది.





# కవర్ స్టిల్‌తో మంట పెట్టిన రకుల్

తెలుగు ప్రేక్షకులకు కెరటం సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్‌కి 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' సినిమాతో హిట్ దక్కింది. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో వెంటనే రకుల్ ప్రీత్ సింగ్‌కి టాలీవుడ్‌లో స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కాయి. మెల్ల మెల్లగా స్టార్ హీరోల సినిమాలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచిన రకుల్ ప్రీత్ సింగ్ ఐదేళ్ల పాటు వరుస సినిమాలు చేసింది. ఒకానొక సమయంలో స్టార్ హీరోల సినిమాలకు సైతం డేట్లు ఇవ్వలేని స్థాయిలో బిజీగా సినిమాలు చేసింది. కానీ కాలం ఎప్పుడూ ఒకలా ఉండదు కదా, తెలుగులో ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. టాలీవుడ్‌లో ఆఫర్లు తగ్గిన సమయంలో ఈ అమ్మడికి బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ ఆరంభం నుంచి సినిమాలతోనే కాకుండా అందమైన ఫోటోలతోనూ ఆకట్టుకుంటూ వస్తోంది. తాజాగా మరోసారి ఇన్‌స్టాగ్రామ్‌లో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రకుల్ ప్రీత్ సింగ్ వార్తల్లో నిలిచింది. ఈసారి ప్రముఖ మ్యాగజైన్ బ్రైడ్స్ టుడే కవర్ పేజ్ పై రకుల్ ప్రీత్ సింగ్ మెరిసిపోయింది. నడుము అందం చూపిస్తూ అందమైన నాభి అందాలను చూపించడం ద్వారా రకుల్ ప్రీత్ సింగ్ చూపు తిప్పనివ్వడం లేదు. ఆకట్టుకునే అందంతో పాటు, కన్నుల విందు చేసే విధంగా రకుల్ ప్రీత్ సింగ్ మేకోవర్ ఉంది. ఇంతటి అందమైన రకుల్ ప్రీత్ సింగ్‌కు ఇంత త్వరగా ఇండస్ట్రీ ఉద్వాసన పలకడం ఏ మాత్రం బాగా లేదు అంటూ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మరోమారు జల్సా విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.



# మోనికాని బాలీవుడ్ అలా చూస్తోందా?

పూజాహెగ్డే కెరీర్ ఎలా ప్రారంభమైందో తెలిసిందే. కోలీవుడ్ లో మొదలైన ప్రస్తానం అటుపై టాలీవుడ్ అక్కడ నుంచి బాలీవుడ్ కి వెళ్లింది. పుట్టి పెరిగింది ముంబై కావడంతో బాలీవుడ్ లోనే స్థిరపడాలని ప్లాన్ చేసుకుంది. కానీ కెరీర్ అక్కడ మాత్రం ఆశించిన విధంగా సాగలేదు. సౌత్ లో వచ్చినట్లు అవకాశాలు హిందీ పరిశ్రమ లో రాలేదు. పదేళ్ల ప్రస్తానం తెలుగు, తమిళ సినిమాలే ఎక్కువగా చేసింది. హిందీలో నాలుగైదు సినిమాలకే పరిమితమైంది. ఆ నాలుగు కూడా పెద్దగా సక్సస్ అవ్వలేదు. అలా పూజాహెగ్డే బాలీవుడ్ కి సపరేట్ గా మారింది. ముంబై బ్యూటీ అయినా బాలీవుడ్ లో మాత్రం అవకాశాలు రాలేదు. తాజాగా ఈ అంశంపై పూజాహెగ్డే తొలిసారి స్పందించింది. ఇప్పటి వరకూ బాలీవుడ్ అంటే పాజిటివ్ గానే స్పందించిన అమ్మడు కాస్త స్వరం మార్చినట్లే కనిపిస్తోంది. హిందీ దర్శక, రచయితలు తనని కేవలం గ్లామర్ డాల్ గానే చూస్తున్నారంది. నటిగా తన లో ట్యాలెంట్ ను గుర్తించలేకపోతున్నారంది. తన ట్యాలెంట్ గురించి తెలియా లంటే సౌత్ లో తాను నటించిన సినిమాలు చూడాలని సూచించింది. తాను కేవలం ఐటం పాటలకు...ప్రత్యేక పాత్రలకు పరిమితమయ్యే నటని కాదని పేర్కొంది. అలాగే హిందీలో ఇంత వరకూ సరైన సినిమాలు గానీ, పాత్రలు గానీ పడలేదని అసహనం వ్యక్తం చేసింది. తనని సౌత్ వాళ్లు నమ్మినట్లు నార్త్ వాళ్లు నమ్మడం లేదా? అన్న సందేహాన్ని వ్యక్తం చేసింది. బాలీవుడ్ పై అమ్మ డు ఇంత వరకూ ఇలాంటి వ్యాఖ్యలు ఎన్నడూ చేయలేదు. హిందీ పరిశ్రమ అంటే పాజిటివ్ గానే స్పందించేది. కానీ అవకాశాలు రాకపోయే సరికి పూజాహెగ్డే తిరుగు బావుటా ఎగరేసినట్లే కనిపిస్తోంది.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, ఆగస్టు 13 : ( సమయం న్యూస్ )** రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆజ్మీరతండా శివారు, రాకాసితండా సమీపంలోని ఆకేరు నది పై నిర్మించిన అక్విడెక్ట్ బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారీ వర్షాలకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా లోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ జిల్లాలు వరంగల్, మహబూబాబాద్ లోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ స్పష్టంగా తెలిపారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శాసన సభ్యుడిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా అధికారి



**బాన్సువాడ ( సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా యువజన మరియు క్రీడా అధికారిగా ఇంచార్జి గా బాధ్యతలు తీసుకున్న రంగా వేంకటేశ్వర్ గౌడ్ బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు,బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా రంగా వేంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలో మినీ స్టేడియం ఎంతో మంది క్రీడాకారులకు ఉపయోగంగా ఉందని, బాన్సువాడ ప్రాంతం లో మినీ స్టేడియం నిర్మించిన స్తానిక శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి క్రీడల పట్ల ఉన్న మక్కువను తెలియజేస్తుందని అన్నారు.అనంతరం ఆయన స్తానిక మినీ స్టేడియం ను సందర్శించి పరిశీలించారు.మినీ స్టేడియం కు వచ్చే క్రీడాకారులకు ,యువకులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.బాన్సువాడ మున్సిపాలిటీ పరిధి లో స్తానిక ప్రజలకు వాకింగ్ కోసం,వ్యాయామం చేయడానికి ఓపెన్ జిమ్ ఉండటం విశేషం అని అన్నారు.భవిష్యత్తులో యువత ,క్రీడాకారుల కోసం మరింతగా స్టేడియం ను మెరుగు పరచటానికి కృషిచేస్తామని ఆయన అన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తెగి డెయిరీ ఫామ్‌షెడ్డు దగ్ధం.

రెండు గేదేలు, ఐదు దూడలు మృతి....



**శివంపేట్ ఆగస్టు 13( సమయం న్యూస్ ) :** శివంపేట్ మండల కేంద్రంలోని బొజ్జ తాండలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బోజ్యా తాండాకు చెందిన బానోతు లక్ష్మణ్ అనే రైతు ఊరి బయట డెయిరీ ఫామ్ షెడ్డు వేసుకొని ఉపాధి పొందుతున్నాడు. బుధవారం రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు షెడ్డుకు మంటలు అంటుకొని రెండు బర్రెలు, ఐదు దుడ్డెలు మంటలకు కాలి మృతి చెందాయి. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయని, లేదా పక్కనే గడ్డివాముకు మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితమే మూడు లక్షల పదివేలు పెట్టి రెండు బర్రెలను కొనడం జరిగిందని బాధితులు వాపోయాడు. వీటి విలువ సుమారు రూ. 5 లక్షల వరకు ఉంటుందని ప్రభుత్వంఅధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు లక్ష్మణ్ కోరాడు. సంఘటన స్థలానికి మండల రెవెన్యూ అధికారి కమలాద్రి చారి ఆదేశాల మేరకు ఆర్ ఐ కిషన్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా చేశారు. అనంతరం ఆర్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాము అని అన్నారు.

# ఈనెల 17 నుండి కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు

### ఉర్సు ఉత్సవాల నిర్వహణపై ౦

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సమావేశం




**హనుమకొండ ఆగస్టు13( సమయం న్యూస్):** ఈనెల 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలకు వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేస్తున్నట్లు మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, బందోబస్తు, తీసుకోవాల్సిన ఇతర జాగ్రత్తలపై మేయర్, గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి.గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ గౌస్ హైదర్, కాజీపేట దర్గా పీఠాధిపత ఖుస్రూ పాషా, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దర్గా పీఠాధిపతి, మేయర్, గ్రేటర్ కమిషనర్, ఇతర శాఖల అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ రోడ్ల మరమ్మతులు, విద్యుత్ దీపాల అలంకరణ, జనరేటర్, తదితర ఏర్పాట్లను చేస్తామని అన్నారు. ఉత్సవాల నేపథ్యంలో తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని, పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహిస్తామన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దర్గా ఉత్సవాల నేపథ్యంలో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు, నిర్వహణ కు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో 'నషాముక్త భారత్' ప్రతిజ్ఞ




**బాన్సువాడ, (సమయం న్యూస్) :** మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని బాన్సువాడ పురపాలక సంఘం కమిషనర్ బి. శ్రీ హరి రాజు పిలుపునిచ్చారు. 'నషాముక్త భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రతిజ్ఞ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ కార్యాలయ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు కలిసి మద్యం, మాదకద్రవ్యాలు, ధూమపానం వంటి వ్యసనాల నుంచి దూరంగా ఉండేందుకు, అలాగే సమాజంలో ఇతరులను కూడా ఈ విషయంలో చైతన్యం కలిగించేలా కృషి చేయాలని ప్రమాణం చేశారు.వ్యసనాలు వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబ, సామాజిక స్థిరత్వానికి కూడా ముప్పు కలిగిస్తాయని కమిషనర్ హెచ్చరించారు. యువత ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...వాతావరణం శాఖ 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించినందున మున్సిపాలిటీ పరిధి లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ప్రజలను కోరారు.అవసరం అయితే తప్పా బయటకు రాకూడదని సూచించారు.విపత్కర పరిస్థితులు ఎదుర్కోవటానికి మున్సిపల్ సిబ్బంది సిద్ధంగా ఉందని అన్నారు.అత్యవసర విభాగాన్ని కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.మున్సిపల్ సిబ్బంది,వార్డు అధికారులు అలెర్ట్ గా ఉండాలని సూచించారు.

## భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,

జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నెంబర్ - 7995074803...నిత్యం అందుబాటులో సిబ్బంది,

అధికారులందరూ ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలి,

ఎన్డిఆర్ఎఫ్,పోలీస్, రెవెన్యూ, ఆర్అండ్బి పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ,

అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి,

జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**మహబూబాబాద్ ఆగస్టు13(సమయం న్యూస్). :**జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ( ఇన్చార్జి )కలెక్టర్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు, బుధవారం మహబూబాబాద్- మరిపెడ రోడ్డులోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి, బైపాస్ రోడ్డును పరిశీలించి గత తేడాది పరివర్షాల వలన వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు,మహబూబాబాద్, మరిపెడ పట్టణలలోని లోతట్టు ప్రాంతాలు, పెద్ద చెరువు, బంధం చెరువు, నిజాం చెరువు, తదితర ప్రదేశాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు, పాత భవనాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు,ప్రమాదకరంగా ప్రవహించే, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని,రైతులు ,రైతు కూలీలు పొలాల వద్దకి వెళ్లకుండా చూడాలని,రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి విభాగం సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి భారీ వర్షాల వలన ఆస్తి ప్రాణ నష్టం పశు సంపద నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని చక చక్యంగా వ్యవహరించాలన్నారు,జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని నిత్యం అందులో సిబ్బంది అందుబాటులో ఉంటారని భారీ వర్షాలు వరదల కారణంగా ఎలాంటి సమస్యలు వచ్చినా ఆ కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు,అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే (బాలికల) వసతి గృహాన్ని సందర్శించారు, వర్షాకాలంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రుచికరమైన వేడివేడి ఆహారాన్ని వడ్డించాలని, స్టోర్ గదిని కిచెన్ డైనింగ్ హాల్ స్టడీ రూమ్స్ లను సానిటేషన్ చేయాలని, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, సూచించారు,స్థానిక తహసిల్దార్లు కృష్ణవేణి, రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు విజయానంద్, రాజేశ్వర్, ఎంపిడిఓ వేణుగోపాల్, పంచాయతీ , మున్సిపల్ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## విద్యార్థులు వర్షానికి తడవకుండా తన కారులో ఎక్కించుకొని తీసుకెళ్లిన కలెక్టర్

- మఠంపల్లి, చౌటపల్లి

చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- తేజస్ నంద్ లాల్ పవార్





**మఠం పల్లి( సూర్యాపేట) ఆగస్టు13( సమయం న్యూస్).**

మఠంపల్లి - రఘునాథపాలెం రోడ్డులో మఠంపల్లి బ్రిడ్జి వద్ద నీరు పొంగి ఉధృతం గా ప్రవహిస్తుండడంతో రఘునాథపాలెం వెళ్లే మోడల్ స్కూల్ విద్యార్థులు వాగు దాటేందుకు ఇబ్బంది పడుతుండడాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గమనించి తన కారులో ఎక్కించుకొని మఠంపల్లి మోడల్ స్కూల్ కు క్షేమంగా తీసుకెళ్లారు.ఒక వేల రాత్రి వరకు వరద తగ్గకపోతే రాత్రికి భోజనం ఏర్పాటు చేసి వర్షం తగ్గిన తర్వాత వాహనం ఏర్పాటు చేసి విద్యార్థులను వారి ఇంటికి పంపించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పట్ల జిల్లా కలెక్టర్ చూపించిన ప్రేమ ,శ్రద్ధల పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.జిల్లా కలెక్టర్ స్వయంగా తన కారులో తీసుకు వెళ్లి పాఠశాలలో వదలడమే కాకుండా క్షేమంగా తిరిగి వారి ఇళ్లకు చేరేలా తీసుకున్న శ్రద్ధ నిజంగా గొప్ప విషయం. అంతకుముందు జిల్లా కలెక్టర్ మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మేళ్లచెర్వు వెళ్లే రోడ్డు బ్రిడ్జిపై చెరువు నుండి నీరు ఉధృతంగా ప్రవహించటంతో ప్రజలను బ్రిడ్జి పై నుండి వెళ్లకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది అక్కడే ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మంగా రాథోడ్, అధికారులు, సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తెలంగాణలో త్వరలో టూరిస్ట్ పోలీస్

## డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్



**హైదరాబాద్ ఆగస్టు13( సమయం న్యూస్) : :** తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్లు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ మరియు పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి శ్రీ మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎం.డి వి.క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలి దశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్లు కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ శ్రీ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ బి2 ఐజిపి శ్రీ తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ శ్రీ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి శ్రీమతి ఇందిర, ఏఐజి శ్రీ రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

# ఈనెల 15న మహాగర్జన సభకు మందకృష్ణ మాదిగ రాక



**కంగ్టి,13ఆగస్టు (సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామానికి వృద్ధులు,వితంతువులు మరియు వికలాంగుల పెన్షన్ పెంపుకై తడ్కల్ లోని దేవి ఫంక్షన్ హాల్ 15ఆగస్టున వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సుకు నారాయణఖేడ్ మరియు జహీరాబాద్ జూక్కల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పెన్షన్ దారులు స్వచ్ఛందంగా రావాలని సంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ రామవరపు శ్రీనివాస్ మాదిగ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా, కంగ్టి మండలం అధ్యక్షులు అబ్రహం మాదిగ,సంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ జంప్గి జాన్ మాదిగ, కోశాధికారి ఎర్రోళ్ల డేవిడ్ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజి మాదిగ ప్రధాన కార్యదర్శులు గంగారాం మాదిగ సలహాదారులు ఎర్రోళ్ల రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

### - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 13, సమయం న్యూస్ :** రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు రావాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న మూడు రోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రధానంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించాలని కోరారు. మండల స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటుచేసి విద్యుత్తు, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులకు గండ్లు పడకుండా చూడాలని సూచించారు. జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల పరిధిలో డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక నాయకులతోపాటు పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.

# అమరావతిలో మరో ఐటీ కంపెనీ 'బాన్‌బ్లాక్ టెక్నాలజీ' ప్రారంభం

- గన్నవరంలోని మేథా పార్క్‌లో 5 వేల చదరపు అడుగుల స్థలంలో ఏర్పాటు
- లాంఛనంగా ప్రారంభించిన సీఈవో సౌరి గోవిందరాజన్
- కొత్త ఐటీ కంపెనీ ఏర్పాటు ద్వారా 300 మందికి ఉద్యోగాలు
- ఫార్మా, హెల్త్, ఆటోమేటివ్, రిటైల్, ఆహార రంగాల్లో సేవలు
- స్త్రీ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా బాన్‌బ్లాక్ పైలట్ ప్రాజెక్ట్
- స్మార్ట్‌బస్ పరికరంతో ప్రయాణీకులకు భద్రత, ట్రాకింగ్ సేవలు
- త్వరలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం : సీఈవో గోవిందరాజన్



**అమరావతి, ఆగస్ట్, 13( సమయం న్యూస్).** అమరావతిలోని మరో ఐటీ కంపెనీ కొలువుదీరింది. కేసరపల్లి ఏపీఐఐసీ- ఏస్ అర్బన్ హైటెక్ సిటీలోని మేథ టవర్ ఒకటవ అంతస్తులో బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ సంస్థను ఏర్పాటు చేసినట్లు సీఈవో సౌరి గోవిందరాజన్ వెల్లడించారు. ఈ కంపెనీ ద్వారా సుమారు 300 ఉద్యోగాలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాన్‌బ్లాక్ కంపెనీ ఫార్మా, హెల్త్, ఆటోమేటివ్, రిటైల్, ఆహార రంగాల్లో సేవలందించనున్నట్లు తెలిపారు. త్వరలోనే బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సైతం ఏర్పాటు చేయనున్నట్లు సీఈవో స్పష్టం చేశారు. వినూత్న ఆవిష్కరణలకు చిరునామాగా మారిన బ్లాక్ చైన్ కంపెనీలలో బాన్‌బ్లాక్ సంస్థ మొదటి పది సంస్థల్లో ఒకటిగా నిలిచిందన్నారు. అమెరికాలో వేగంగా వృద్ధి సాధిస్తున్న బాన్‌బ్లాక్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ విస్తరించడం గర్వంగా ఉందని సీఈవో గోవిందరాజన్ తెలిపారు. తమ కస్టమర్లకు తక్కువ సమయంలో నాణ్యమైన సాఫ్ట్ వేర్ సేవలను ఎక్కువ ఖర్చులేకుండా అందించడమే తమ లక్ష్యమన్నారు. పది మంది కూర్చునే విధంగా బోర్డు రూమ్, చర్చలు, సమావేశాలకు మరో పెద్ద గది, ఇద్దరు మేనేజర్లు కూర్చునే విధంగా క్యాబిన్లు, 60 వర్క్ స్టేషన్లు, ఒక సెక్యూర్ సర్వర్ రూమ్, ఉద్యోగుల సౌకర్యార్థం రిసెప్షన్, ప్రైవేట్ ప్యాంట్రీ వంటి వసతులతో కార్యాలయాన్ని తీర్చిదిద్దామని సీఈవో తెలిపారు. సంస్థ ఏర్పాటులో ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం మ-రువలేనివన్నారు. ఈ కంపెనీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, ఐఓటీ ప్రాజెక్టుల విషయంలో కస్టమర్లకు సంతృప్తికర సేవలందిస్తామన్నారు.

### స్త్రీ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా బాన్‌బ్లాక్ పైలట్ ప్రాజెక్ట్

స్త్రీ శక్తి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్ట్ 15వ తేదీన ప్రారంభిస్తున్న సందర్భంగా బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ రూపొందించిన 'స్మార్ట్ బస్ ఐవోటీ డివైజ్'ను పైలట్ ప్రాజెక్టు కింద ఆర్టీసీ బస్సుల్లో అమరుస్తున్నట్లు సీఈవో గోవిందరాజన్ వెల్లడించారు. విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించే బస్సుల్లో ఈ డివైజ్ లు పని చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పరికరాల ద్వారా ఆర్టీసీ బస్ కదలికలను ప్రత్యేకంగా అమర్చిన 360 డిగ్రీల కెమెరా ద్వారా రియల్ టైమ్ లో పర్యవేక్షణకు ఆ డివైజ్ లు ఉపయోగపడతాయన్నారు. నిఘా, అత్యవసర సేవలు, భద్రత, బస్సు నిర్వహణకు అవసరమైన డేటా మేనేజ్ మెంట్ విషయంలో పరికరాలు సహకారిస్తాయన్నారు. మహిళా సాధికారత, ప్రజా సేవకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమంలో ఏఐ ఆధారిత సేవలందించి రాష్ట్ర ఆవిష్కరణలలో కీలకమవుతామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యంలో తామూ భాగస్వామ్యమవుతున్నందుకు గర్వంగా ఉందని సీఈవో గోవిందరాజన్ వెల్లడించారు. ఐటీ రంగం సహా అన్ని రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలున్న ఏపీకి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బాన్‌బ్లాక్ సంస్థకు చెందిన కార్పొరేట్ సర్వీసెస్ డైరెక్టర్ జమునాదేవి దయానిధి, పబ్లిక్ బిజినెస్ యూనిట్ డైరెక్టర్ సాయిరాం మత్తి పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి,

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్

**మహబూబాబాద్ ఆగస్టు13( సమయం న్యూస్). :** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అన్నారు,బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞనేను మాదకద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని. ప్రతిజ్ఞ చేయుచున్నానని,

అదనపు కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి వెల్ఫేర్ అధికారిని శిరీష, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు, ఐసిడిఎస్ సిబ్బంది రాజు, కొప్పు ప్రసాద్, కలెక్టరేట్ లోని అన్ని సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# బిగులోని వెంకటేశ్వర్ స్వామి దేవస్థాన అభివృద్ధి కి చర్యలు.

**భూపాల పల్లి ఆగస్టు13( సమయం న్యూస్) :** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు బుధవారం బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర అభివృద్ధి చర్యలపై సమీక్ష నిర్వహించారు. జాతర ప్రాంగణంలో అవసరమైన మౌలిక వసతులు, రహదారి సదుపాయాలు, త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య ఏర్పాట్లపై అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భక్తులు ఎక్కువగా వచ్చేలా ప్రాచుర్యం కల్పనకుకోనేరు, బావి పునర్నిర్మాణం, మెట్లు వెడల్పు, వెళ్ళడానికి తిరిగి రావడానికి మెట్లు, మెట్లకు రైలింగ్ ఏర్పాటు, కల్యాణ మండపం నిర్మాణం, భక్తులు తల నీలాలు ఇవ్వడానికి కల్యాణ కట్ట, వైపు లైన్ల ద్వారామంచినీటి సౌకర్యం, మౌలిక వసతులు కల్పనకు అవసరమైనఅటవీశాఖ భూమిని కేటాయించాలని అటవీ శాఖ అధికారికి సూచించారు.అభివృద్ధి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. విశేష ప్రాధాన్యత ఉన్నఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడం ద్వారా అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా ఈ ప్రాంతం పర్యటకంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.అంతకు ముందు ప్రాంగణంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొక్కలు నాటారు. పచ్చదనం పెంపుదల ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఆర్ అండ్ బి,.పీఆర్ ఈఈ లు రమేష్, వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఆసక్తి గల నిరుద్యోగులు ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి**

**టామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ఆగస్టు-13:( సమయం న్యూస్). :** ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని కలెక్టర్ తెలిపారు.

జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (14-16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( 32.76%-% 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్స్ట్రక్షన్ వర్కర్: (19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ - ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( 6%-%10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ %-% హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు

టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# చెరువు మధ్యలోకి వెళ్లి విద్యుత్ పునరుద్ధరణ



ఓ వైపు భారీ వర్షాలు కురుస్తున్నా విద్యుత్ అంతరాయం కలగకుండా సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు. చెట్లు, స్తంభాలు నేలకొరగడంతో వైర్లు తెగిపడినా గంటల్లో బాగు చేస్తున్నారు. తాజాగా సిద్దిపేటలోని నాగసముద్రం చెరువు మధ్యలో తెగిపోయిన లైన్ను పునరుద్ధరించేందుకు లైన్మెన్ హైముద్దీన్ సాహసం చేశారు. తాడు సాయంతో చెరువు మధ్యలోకి వెళ్లి స్తంభం ఎక్కి కనెక్షన్ ఇచ్చారు.